జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 123 విశాఖపట్నం మంగళవారం 18 జనవరి 2022 8 పేజీలు వెల : 5.00

## ప్రతిపక్షాలు విద్యా వ్యవస్థను రాజకీయం చేస్తున్నాయి: ఆదిమూలపు సురేష్



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకు 7 కోట్ల డోసుల వ్యాక్సిన్లు వేశామని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 4 కోట్ల మందికి తొలిడోసు, 3 కోట్లమందికి రెండో డోసు వేశామని పేర్కొన్నారు. పాఠశాలల్లో టీచర్లందరికీ రెండు డోసుల వ్యాక్సినేషన్ పూర్తి చేశామని చెప్పారు. 15 ఏళ్లు దాటిన పిల్లలకు 95 శాతం వ్యాక్సినేషన్ పూర్తి చేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యాక్సినేషన్ ప్రక్రియపై లోకేష్ అవాస్తవ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలు ఏ అంశమూ దొరక్క విద్యా వ్యవస్థ రాజకీయం చేస్తున్నాయని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్, ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు.

## అబుధాబీలో డ్రోన్ దాడిలో ఇద్దరు భారతీయులు సహా ముగ్గురు మృతి



అబుధాబీ: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని అబుధాబీ ఎయిర్‌పోర్ట్ సమీపంలో యెమెన్ హౌతీ ఉగ్రవాదులు డ్రోన్ల ద్వారా జరిపిన దాడుల్లో ఇద్దరు భారతీయులు సహా ముగ్గురు చనిపోయారు. ఆరుగురు గాయపడ్డారు. ఘటనలో మూడు పెట్రోల్ ట్యాంకర్లు పేలిపోయాయి. దాడుల నేపథ్యంలో ఎయిర్‌పోర్ట్‌లో విమానాల రాకపోకలు పూర్తి స్థాయిలో నిలిచిపోయాయి. దాడి తమ పనే అని హౌతీ ఉగ్రవాదులు ప్రకటించుకున్నారు.

## ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు..

# సిద్ధంగా ఉన్నాం: సీఎం జగన్

### కోవిడ్‌పై సమీక్షలో కీలక నిర్ణయాలు తీసుకున్న సీఎం.. అధికారులకు ముఖ్య ఆదేశాలు



అమరావతి : కోవిడ్ నివారణ, నియంత్రణ, వ్యాక్సినేషన్‌పై క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో కోవిడ్ వ్యాప్తి, నివారణా చర్యలు, వ్యాక్సినేషన్‌పై సీఎంకు అధికారులు వివరాలు తెలియజేశారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు స్పష్టం చేశారు. రెండో వేవ్‌తో పోల్చిచూస్తే ఆస్పత్రుల్లో కోవిడ్ చికిత్సకోసం పడకల సంఖ్యను కూడా పెంచి సిద్ధం చేశామన్నారు. అన్నిజిల్లాల్లో కలిపి 53,184 పడకలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దాదాపు 27వేల యాక్టివ్ కేసుల్లో కేవలం 1100 మంది మాత్రమే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అధికారులు సీఎంకు వివరించారు. ఇందులో ఆక్సిజన్ అవసరమైన వారి సంఖ్య సుమారు 600 మంది మాత్రమే అన్నారు. అధికారుల నంచి అన్ని వివరాలు తెలుసుకున్న సీఎం.. ఈ మేరకు వైద్య పరంగా అవసరాలను గుర్తించాలని సూచించారు. అవసరమైన ఆక్సిజన్‌ను, మందులను వెంటనే సిద్ధం చేయాలన్నారు. గతంలో ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేయాలంటే కనీసం 14 రోజులు ఉండేదని, ఇప్పుడు వారం రోజులకు ముందే డిశ్చార్జి అవుతున్నారని అధికారులు సీఎంకు చెప్పారు. సీఎం ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గానికి ఒక కోవిడ్‌కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

104 కాల్‌సెంటర్‌పైనా సీఎం సమీక్ష

కాల్ సెంటర్ పటిష్టంగా పనిచేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. టెలిమెడిసిన్ కోసం కాల్‌చేసిన వారికి వైద్యం అందేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రికాషన్ డోస్ వేసుకునేందుకు ఇప్పుడున్న 9 నెలల వ్యవధిని 6 నెలల వ్యవధికి తగ్గించాలంటూ కేంద్రానికి లేఖరాయాలని సీఎం ఈ సందర్భంగా నిర్ణయించారు. దీనివల్ల ఫ్రంట్‌లైన్ వర్కర్లకు, అత్యవసర సర్వీసులు అందిస్తున్న వారికి ఉపయోగమని సమావేశంలో జగన్ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా ఆస్పత్రిపాలు కాకుండా చాలామందిని కోవిడ్‌నుంచి రక్షించే అవకాశం ఉంటుందన్నారు.


వ్యాక్సినేషన్

రెండో డోస్ వ్యాక్సినేషన్‌లో మిగతా జిల్లాలతో పోలిస్తే కాస్త దిగువన ఉన్న ఐదు జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సీఎం అధికారుల ఆదేశించారు. 15 నుంచి 18 ఏళ్లవారికి నెల్లూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 100శాతం వ్యాక్సినేషన్‌ను పూర్తి చేశారు. మరో 5 జిల్లాల్లో (మిగతా 2లో..)

## 20 కోట్లకు చేరుకున్న ఇశ్రమ్ రిజిస్ట్రేషన్స్..

### రూ. 2 లక్షల బీమా.. నిబంధనలు పాటించకుంటే రద్దు

ఢిల్లీ: మోడీ సర్కార్ ఎన్నో రకాల పథకాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ స్కీమ్ వల్ల వివిధ వర్గాల వారికి ఎంతో మేలు కలిగిస్తున్నాయి. ఇప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం కొత్త స్కీమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు ప్రయోజనం కలుగనుంది. మోదీ సర్కార్ ఇశ్రమ్ వెబ్‌సైట్ తీసుకువచ్చింది. అసంఘటిత కార్మికులు ఈ వెబ్‌సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు. పేరు నమోదు చేసుకున్న వారికి పలు రకాల ప్రయోజనాలు లభిస్తాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుంది. అయితే ఇప్పటి వరకు 20 కోట్ల అసంఘటిత రంగంలోని కార్మికులు ఈ వెబ్‌సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకున్నట్లు ఈ-శ్రమ్ ప్లాట్‌ఫామ్ తెలిపింది. దీనిని సెప్టెంబర్ 2021లో (మిగతా 2లో..)






## పంజాబ్ సీఎం అభ్యర్థి ఖరారు.. !

న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ పంజాబ్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ఆ పార్టీ చీఫ్ కేజ్రీవాల్ నేడు ప్రకటించనున్నారు. పంజాబ్ పర్యటన సందర్భంగా ఢిల్లీ సీఎం ఈ ప్రకటన చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. (మిగతా 2లో..)

## హద్దుల్లో ఉండండి...: నితీష్ పార్టీకి బీజేపీ వార్నింగ్



పాట్నా: ఎవరి హద్దుల్లో వారు ఉండాలని, లేదంటే గట్టి సమాధానం ఎదుర్కోవాల్సి వస్తుందని బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యూనైటెడ్ పార్టీ నేతలకు బిహార్ బీజేపీ అధినేత సంజయ్ జైశ్వాల్ హెచ్చరించారు. ప్రధాని నరేంద్రమోదీని జేడీయూ నేతలు తరుచూ ట్విట్టర్‌లో ట్యాగ్ చేస్తుండడంపై ఆయన పై విధంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానితో ట్విట్టర్–ట్విట్టర్ అంటూ ఆడొద్దని అన్నారు. సినీ రచయిత జయ ప్రకాష్ సిన్హాకు ఇచ్చిన పద్మశ్రీని వెనక్కి వెనక్కి తీసుకోవాలంటూ జేడీయూ నేతలు డిమాండ్ చేస్తున్నారు. వాళ్లు చేసే ట్వీట్లలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని ట్యాగ్ చేస్తున్నారు. చక్రవర్తి అశోకుడిపై సిన్హా చేసిన వ్యాఖ్యల కారణంగా అవార్డు వెనక్కి తీసుకోవాలని జేడీయూ నేతలు డిమాండ్ చేస్తున్నారు. నిజానికి, అశోకుడిని ఔరంగాజేబ్‌ని సమానంగా చూపించడంపై సిన్హాపై సంజయ్ జైశ్వాల్ కేసు నమోదు చేశారు. కేజ్రీవాల్కానీ, జేడీయూ నేతలు ఈ విషయాన్ని పెద్దది చేయడం, ప్రధాని మోదీని ట్యాగ్ చేసి ట్వీట్లు చేయడం ఆయనను విసుగు తెప్పించినట్లు ఉంది. (మిగతా 2లో..)

## మందుబాబులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..

### మద్యం షాపుల పనివేళలు పొడిగింపు



అమరావతి : ఏపీ సర్కార్ మందుబాబులకు మరో గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల పనివేళలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మరో గంట పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాత్రి 10 వరకు మద్యం దుకాణాల నిర్వహణ ఉంటుందని ఆబ్కారీ శాఖ స్పష్టం చేసింది. బేవరేజెస్ కార్పొరేషన్ దుకాణాలు రాత్రి 10 వరకు నిర్వహణ ఉంటుందని స్పష్టం చేసింది. విక్రయ ఖాతాల నిర్వహణకు మరో గంట సమయం పెంచినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

## ఇమ్రాన్‌ఖాన్ అంతర్జాతీయ బిచ్చగాడు: జమాతే ఇస్లామీ చీఫ్



ఇస్లామాబాద్: పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పై జమాతే ఇస్లామీ (జేఐ) చీఫ్ సిరాజుల్–హక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇమ్రాన్‌ను 'అంతర్జాతీయ బిచ్చగాడు' అని అభివర్ణించారు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభంతోపాటు అన్ని సమస్యలకు ఆయనే కారణమని ఆరోపించారు. ఆయనను సాగనంపితే తప్ప సమస్యలు పరిష్కారం కావన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో లాహోర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇమ్రాన్‌ఖాన్ ప్రభుత్వం పెట్రో ధరలను దారుణంగా పెంచేసిందని మండిపడ్డారు. ఇమ్రాన్, పాకిస్థాన్ రెండూ కలిసి పనిచేయడం సాధ్యం కాదన్నారు. దేశ రాజకీయాల్లో కూడికలు, తీసివేతలకు చోటు లేదని, ఇమ్రాన్ నిష్క్రమణ ఒక్కటే అన్ని సమస్యలకు చక్కని పరిష్కారమని అన్నారు. రుణాల కోసం అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) చుట్టూ పాకిస్థాన్ చక్కర్లు కొడుతుండడంపై సిరాజుల్ మాట్లాడుతూ.. ఇమ్రాన్ ఓ అంతర్జాతీయ బిచ్చగాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీటీఐ సారథ్యంలోని పాక్ ప్రభుత్వం ఇక దేశాన్ని పాలించలేదంటూ నిప్పులు చెరిగారు.

# వైభవంగా బుద్ధ మేళ

**రూ. 5 కోట్ల నిధులతో విశాఖ బుద్ధిని కొండను బౌద్ధ విహారం అవతరించనుంది**






విశాఖ పశ్చిమ (ప్రజాపాలన): విశాఖ బౌద్ధ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో భారతీయ వారసత్వ సంపదల్లో ఒకటైన విశాఖ బుద్ధిని కొండ చారిత్రక ఆనవాళ్ళను పరిరక్షణకై ప్రతి ఏటా సంక్రాంతి తర్వాత కనుమ పండుగనాడు విశాఖ అనకాపల్లి బుద్ధిని కొండ బౌద్ధ మేళా వైభవం గా జరిగింది. ఈసందర్భంగా బుద్ధుని కొండవద్ద ఏర్పాటుచేసిన సమావేశానికి అధ్యక్షత వహించిన సంఘం అధ్యక్షుడు మాటూరి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ వారసత్వ సంపద ను పరిరక్షణ లో భాగంగా కేంద్ర నిధులు తో బుద్ధుని కొండను మరింత శోభాయ మానంగా భవిష్యత్తు లో తయారు కానున్న దని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాయన్మార్ బౌద్ధ భిక్షువు ఆయుపాల మహాథేరో, ప్రత్యేక అథితి మహాబోధి సొసైటీ బౌద్ధ భిక్షువు సంఘపాల బంతేజీ హాజరై బుద్ధుని సూక్తులు సమానత్వాన్ని, సౌభ్రాతృత్వాన్ని బోధిస్తున్నాయి న్నారు. భారత వారసత్వ ఆనవాళ్ళ నాలుగు సింహాలు చిహ్నాలే భారతీయ ముద్రికగా ఉందని వెల్లడించారు. దీనికి ముందు బుద్ధిని కొండపై పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన సందర్శకులకు వసంత రాజేంద్ర ప్రసాద్, కొల్లాబత్తుల ప్రసాదరావు లు భోజనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బుద్ధిష్ట్ లు, దళిత, బహుజన సంఘాలు ప్రతినిధులు , విష్ణు మూర్తి, గోవర్ధన్, పెయ్యిల సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## హద్దుల్లో ఉండండి...: నితీష్ పార్టీకి బీజేపీ వార్నింగ్

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం తన ఫేస్‌బుక్ ఖాతా ద్వారా స్పందిస్తూ “కూటమి బలంగా, ఎక్కువ రోజులు ఉండాలంటే కూటమిలోని పార్టీల నేతలు ఎవరి పరిమితుల్లో వారు ఉండాలి. ఒక వైపు నుంచే ఇలాంటిది ఆశించడం సమంజసం కాదు. రాష్ట్రపతి ఇచ్చిన అవార్డును వెనక్కి తీసుకొమ్మని ప్రధానమంత్రిని డిమాండ్ చేయడం ఏంటి? 74 ఏళ్ల పద్మ అవార్డుల చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదు. రెజ్లర్ సుశీల్ కుమార్‌పై హత్యా ఆరోపణలు వచ్చినప్పటికీ అవార్డు వాపసు అంశంలో ఎలాంటి నిర్ణీత ప్రమాణాలు లేని కారణంగా వెనక్కి తీసుకోలేమని రాష్ట్రపతి తెలిపారు. కాబట్టి మోదీతో ట్విట్టర్ ట్విట్టర్ అంటూ ఆడే ఆటలు ఆపేయండి. లేదంటే బిహార్‌లోని 75 లక్షల మంది బీజేపీ కార్యకర్తలు సమాధానం చెప్తారు” అని రాసుకొచ్చారు. ఇంకా ఆయన మాట్లాడుతూ బిహార్‌లో ప్రభుత్వాన్ని మంచి వాతావరణంలో శాంతియుతంగా నడిపించాలని, అందుకు ఇరువైపుల నుంచి సహకారం ఉండాలని గుర్తు చేశారు. ఏదైనా సమస్య ఉంటే ఇరు వర్గాలు కూర్చొని తేల్చుకోవాలని కోరారు. అయితే చివరగా 2005కి ముందు ముఖ్యమంత్రి నివాసంలో హత్యలు, కిడ్నాప్‌లు జరిగేవని, ఇప్పుడు అలా మారడం తమకు ఇష్టం లేదంటూ సంజయ్ జైశ్వాల్ చేసిన వ్యాఖ్యలపై నెటిజెన్లు ఎక్కువగా చర్చించుకుంటున్నారు.

## గన్నవరం విచ్చేసిన భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

**ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్, దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్**



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి జనవరి17: జిల్లాలో మూడు రోజుల పర్యటన సందర్భంగా భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు గన్నవరం చేరుకున్నారు. చెన్నై నుండి ప్రత్యేక రైలులో సోమవారం రాత్రి 8.15 ని.లకు గంటలకు గన్నవరం రైల్వే స్టేషన్ చేరుకున్నారు. ఉప రాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట దేవాదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ, డిజిపి గౌతం సవాంగ్ , సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి ప్రశాంతి, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా, డి సి పి విష్ణువర్ధన్, జిల్లా కలెక్టర్ జె. నివాస్, రైల్వే డి.ఆర్.ఎం సివేంద్ర మోహన్, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, , ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్య రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ శర్మ, నూజివీడు ఆర్డీఓ కె.రాజ్యలక్ష్మి, తహసిల్దార్ నరసింహారావు, రెవిన్యూ, పోలీస్, రైల్వే శాఖల అధికారులు , ప్రభృతులు వున్నారు. అనంతరం ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు గన్నవరం రైల్వే స్టేషన్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి ఉంగుటూరు మండలం ఆత్కూరు లోని స్వర్ణభారతి ట్రస్ట్ కు బయలుదేరి వెళ్లారు. అనంతరం స్వర్ణభారతి ట్రస్ట్ లో బస చేస్తారు.

## వైసీపీ ప్రభుత్వ రాక్షస పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది - ఎమ్మెల్యే ఏలూరి



చీరాల(ఒంగోలు) : వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, ఆ పాలనను అంతం చేయాల్సిన సమయం ఆసన్నమైందని, రాబోయే ఎన్నికలలో ప్రజలే తగినబుద్ధి చెబుతారని,అధికారమదంతో విర్రవీగితే ప్రజాగ్రహం తప్పదని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్ల మెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసుల దౌర్జన్య కాండలో తీవ్రంగా గాయపడిన, నరస రావు పేట నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబును, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి, తెలుగు దేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరామర్శించారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, అర వింద బాబులతో కలిసి, విలేకరులసమావేశంలో తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి, తెదేపా నాయకులు, కార్యకర్తల పై భౌతిక దాడులు,బెదిరింపులు,అరాచకాలు అధికమ య్యాయని ఆరోపించారు.రాచరికపు విధ్వంసకరపరిపాలన చేస్తున్న ఈప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. వైకాపాపాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధీ జరగలేదని అన్నారు. వైకాపా పాలనలో రోజుకో చోట తెదేపా నాయకులు, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నా, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. గడచిన రెండున్నరేళ్లలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధీ లేదని విమర్శించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని విస్మరించి ద్రోహం చేస్తున్న ఈ ప్రభుత్వంపై, ప్రజలంతా ఏకమై ఎదురు తిరిగి పోరాడాలన్నారు. ఎదురు తిరిగిన వారిని పిచ్చోడని ముద్రవేసి, మానసిక క్షోభకు గురిచేసి, హత్యలుచేస్తున్నారని ఆరోపించారు.తెలుగుదేశం ప్రభుత్వహయాంలో, అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను ఎత్తివేసి, ప్రజలను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం సంక్షేమం పేరుతో, దోపిడీ పాలన సాగి స్తోందని ఆరోపించారు. ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికి సంక్షేమాన్ని వాడుకుంటోందని, ఈ విషయాన్ని ప్రజలంతా గమనించాలన్నారు. ముఖ్యమంత్రి మద్యనిషేధం అని గొప్పలు చెప్పిమద్యం పేరుతో, వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు.

## ఎమ్మెల్యే బలరాం, వైసీపీ యువనేత వెంకటేష్‌లు అండగా ఉన్నారు.. అధైర్య పడవద్దు..: ఆర్ బి కె చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల(ఒంగోలు) : ఎమ్మెల్యే బలరాం, ఆయన తనయుడు వైసీపీ యువనేత కరణం వెంకటేష్‌లు, అండగా ఉన్నారని, అధైర్య పడవద్దు..,అని రైతులకు, ఆర్.బి.కె చైర్మన్ కావూరి.రమణారెడ్డి ధైర్యం చెప్పారు. ఇటీవల కురిసిన వర్షాలకు చీరాల మండలంలో బుర్లవారిపాలెం, పిట్టువారి పాలెం పంచాయతీలలో, నీట మునిగిన వరిపంటలను, చీరాల మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఆర్ బి కె అధికారులు పరిశీలించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా, రైతుబిడ్డ ఎమ్మెల్యే కరణంబలరామకృష్ణమూర్తి,ఆయనతనయుడు వైసీపీ యువనేత కరణం వెంకటేష్‌లు కృషి చేస్తున్నారని, అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటారని, రైతులకు భరోసా ఇచ్చారు. వెంటనే నీటిని మురుగుకాలువల ద్వారా బయటకుపంపాలని సూచించారు. వ్యవసాయఅధికారులు రెండురోజులలో పరిశీలించి, పంటనష్టం అంచనా వేసి, చీరాల శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, వైసీపీ యువనేత వెంకటేష్ బాబుల దృష్టికి తీసుకెళ్లి, నష్టపరిహారం అందేవిదంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పంట నష్టపోయిన రైతులు అందరు ఆర్ బి కె కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు బుర్ల చిన్న వెంకటేశ్వర్లు, బోయిన స్వాములు మరియు రైతులు బుర్ల సాంబశివరావు, మల్లవారపు యేసురత్నం, పిట్టు బాలకృష్ణ, ఆర్ బి కె అధికారులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఆమంచి



చీరాల(ఒంగోలు) : ఏఎంసీ డైరెక్టర్ కనపర్తి బజ్జిబాబు సోదరుని కుమారుని వివాహాము, చీరాల పట్టణములోని లూథరన్ చర్చి ప్రాంగణము లోని కమ్యూనిటీ హాలులో జరుగగా, చీరాల నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమములో ఆమంచితోపాటు కౌన్సిలర్లు సల్లూరి సత్యానందం, పాపిశెట్టి సురేష్ నాయుడు, ప్రముఖ న్యాయవాది కర్నేటి రవి, పరుసబోయిన తులసి, గరికపాటి సుధీర్, కొండ్రు కిరణ్, పైడి రాజేష్, తానం బుజ్జి పాల్గొన్నారు.

# సిద్ధంగా ఉన్నాం: సిఎం జగన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ వయసులవారికి 90 శాతానికిపైగా వ్యాక్సినేషన్ పూర్తి అయ్యింది. మరో నాలుగు జిల్లాల్లో 80శాతానికిపైగా వ్యాక్సినేషన్ కంప్లీట్ చేశారు. మిగిలిన జిల్లాల్లోనూ ఉద్ధృతంగా వ్యాక్సినేషన్ చేయాలని సీఎం ఆదేశించారు.కోవిడ్ పరీక్షల్లో కేంద్రం కొత్త మార్గదర్శకాలపైనా సమావేశంలో సీఎం చర్చించారు. కోవిడ్ లక్షణాలు లేనివారికి ఎలాంటి పరీక్షలు చేయొద్దని ఐసీఎంఆర్ కొత్త మార్గదర్శకాల్లో పేర్కొందని అధికారులు సీఎంకు నివేదించారు. కోవిడ్ పాజిటివ్ తేలినవారి కాంటాక్ట్‌లో కేవలం హైరిస్క్ ఉన్నవారికి పరీక్షలు చేయాలని ఐసీఎంఆర్ స్పష్టం చేసిందని తెలిపారు.

కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణ ప్రగతిపైనా సీఎం సమీక్ష..

ఆరోగ్య శ్రీపై పూర్తి వివరాలు తెలిపేలా విలేజ్, వార్డ్ క్లినిక్స్‌లో ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెద్ద హోర్డింగ్ పెట్టాలని సీఎం ఆదేశించారు. ఆరోగ్య శ్రీ రిఫరల్ పాయింట్‌గా క్లినిక్స్ వ్యవహరించాలని, వైద్యం కోసం ఎక్కడకు వెళ్లాలన్నదానిపై పూర్తి వివరాలతో సమాచారం లభించాలని సీఎం సూచించారు. ఆరోగ్యశ్రీ కింద పేషెంట్ రిఫరల్ వ్యవస్థపై రూపొందించిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్‌ను సీఎం సమగ్రంగా రివ్యూ చేశారు. నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్య మిత్రలకు, గ్రామ–వార్డు సచివాలయాల్లో ఆరోగ్య మిత్రలకు, పీహెచ్‌సీ ఆరోగ్య మిత్రలకు, 104 మెడికల్ ఆఫీసర్‌కు, 108 మెడికల్ ఆఫీసర్‌కు రూపొందించిన ఎస్‌ఓపీలను సీఎం పరిశీలించారు. విలేజ్ క్లినిక్‌లలో శాశ్వతంగా హోర్డింగ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. అత్యవసర వైద్య సేవలు కావాల్సిన వచ్చినప్పుడు ఎవరిని, ఎలా సంప్రదించాలనేది స్పష్టంగా తెలియాలన్నారు. విలేజ్ క్లినిక్‌తో పాటు సచివాలయం, రైతు భరోసా కేంద్రాలలో కూడా హోర్డింగ్ ఏర్పాటుచేయాలన్న సీఎం సూచించారు.

విలేజ్‌క్లినిక్‌కు వెళ్లినా, పీహెచ్‌సీ, నెట్‌వర్క్ ఆస్పత్రి ఇలా పేషెంట్ ఎక్కడకు వెళ్లినా.. వారి ఆరోగ్య పరిస్థితిని వెంటనే తెలుసుకుని, వైద్యం కోసం ఎక్కడకు పంపాలన్న విధానం చాలా పటిష్టంగా ఉండాలని సీఎం ఆదేశించారు. 104, 108, పీహెచ్‌సీలు, ఇతర ఆరోగ్య కేంద్రాల్లో ఉండే డాక్టర్లు కూడా ఈ ప్రక్రియలో భాగమయ్యేలా చూడాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఈ సేవల సమన్వయం కోసం యాప్ పనిచేయాలని సీఎం సూచించారు. 108 కు కాల్ చేసినా, ఆరోగ్య మిత్ర రిఫర్ చేసినా ఈ యాప్ దగ్గరలో ఉన్న నెట్‌వర్క్ ఆస్పత్రికి రిఫర్ చేస్తుందని అధికారులు సీఎంకు వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వినియోగంపై కూడా దృష్టి పెట్టాలన్న సీఎం ఆదేశించారు. దీని ద్వారా వ్యవస్థ మరింత బలపడుతుందన్నారు. రిఫరల్ వ్యవస్థలో ఏఐ వాడగలిగితే మరింత పారదర్శకంగా ఉంటుందని చెప్పారు. నెట్ వర్క్ ఆస్పత్రిలో చికిత్సతో పాటు ఆరోగ్య ఆసరా అందించిన అనంతరం ఇంటికి వెళ్లిన పేషెంట్ ఆరోగ్య పరిస్థితిపై ఏఎన్ఎం ఆరా తీరాయలని సీఎం ఆదేశించారు. దీంతో పాటు మరలా ఎలాంటి సమస్య వచ్చినా అందుబాటులో ఉంటామన్న విషయాన్ని తెలిపాలన్నారు. ఇది పేషెంట్‌కు గొప్ప ధైర్యాన్నిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు.

## యూనిట్ టీవీఎస్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే గోపి రెడ్డి , ఎంపీ ల లావు,మిదున్ రెడ్డి



నరసరావుపేట. ప్రజాపాలన : నరసరావుపేట పట్టణంలో అత్యాధునిక హంగులతో నూతనంగా ఏర్పాటుచేసిన “ యూనిటీ టీవీఎస్” షోరూం ను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , పార్లమెంటు సభ్యులు శ్రీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు ,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రారంభించారు. పట్నంలోని పల్నాడు రోడ్ లో గల యూనిటీ టీవీఎస్ షోరూం నూతన హంగులతో కొత్త కొత్త మోడల్స్ మోటార్ బైక్ ల తో షోరూంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు ఎడ్లపోటీలలో విజేతకు, అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి



ఒంగోలు : కందుకూరు నియోజకవర్గం కాకుటూరులో,తెలుగుదేశంపార్టీ సీనియర్‌నాయకులు ఇంటూరి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, రాష్ట్ర స్థాయి జూనియర్ విభాగంలో,బండలాగుడు పోటీలు అట్టహాసంగా జరిగాయి.ఈ పోటీలలో మార్టూరుకు చెందిన పోపూరి.శ్రీనివాసరావు గిత్తలు, 3352 అడుగులు లాగి, ప్రథమస్థానంలో నిలిచాయి.విజేతకు తెదేపానాయకులు ఇంటూరి నాగేశ్వరరావు,80వేల నగదుబహుమతి అందజేశారు. రాష్ట్రస్థాయిలో పోపూరి బుల్స్ విజేతగా నిలవడంతో, పోపూరి శ్రీనివాసరావును, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందించారు.

## పంజాబ్ సీఎం అభ్యర్థి ఖరారు.. !

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ జాతీయ కన్వీనర్ అయిన కేజ్రీవాల్ మంగళవారం పంజాబ్‌లోని మొహాలిలో విలేకరుల సమావేశంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తారని సమాచారం. పంజాబ్‌లోని 117 స్థానాలకు గాను గత ఎన్నికల్లో ఆప్ 17 స్థానాలు సాధించి ప్రధాన ప్రతిపక్ష హోదా సంపాదించుకుంది. వచ్చే నెల 20న పంజాబ్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి అభ్యర్థిని మీరే నిర్ణయించాలంటూ కేజ్రీవాల్ ఆ అవకాశాన్ని ప్రజలకే ఇచ్చారు. ఇందుకోసం ఓ నంబరు కూడా కేటాయించారు. కేజ్రీవాల్ ప్రకటనకు విశేష స్పందన లభించింది.96 గంటల్లో ఏకంగా 19 లక్షల మంది తమ అభిప్రాయాలను తెలియజేశారని పంజాబ్ ప్రతిపక్ష నేత హర్పాల్ సింగ్ చీమా తెలిపారు. వీరిలో 6.5 లక్షల మంది వాట్సాప్ ద్వారా వెల్లడించగా, దాదాపు 2.25 లక్షల్ మంది వాయిస్ మెసేజ్ ద్వారా, 8 లక్షల మంది వాయిస్ కాల్ ద్వారా తమ అభిప్రాయాన్ని వెల్లడించినట్టు చెప్పారు. సంగ్రూర్ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న పంజాబ్ ‘ఆప్’ చీఫ్ భగవంత్ మాన్ వైపు ఎక్కువమంది ప్రజలు మొగ్గు చూపినట్టు తెలుస్తోంది. పంజాబ్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించినప్పటికీ తాను ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం నుంచి దిగిపోబోనని కేజ్రీవాల్ పలు సందర్భాల్లో తెలియజేశారు.

## 20 కోట్లకు చేరుకున్న ఇశ్రమ్ రిజిస్ట్రేషన్స్..

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. అసంఘటి రంగానికి చెందిన 16 నుంచి 56 సంవత్సరాల మధ్య ఉన్నవాళ్లు ఇందులో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

వివరాలు సరిగ్గా లేకుంటే కార్డు రద్దు..

కాగా, ఇందులో రిజిస్ట్రేషన్ చేసుకునే వారు పూర్తి వివరాలు అందజేయాల్సి ఉంటుంది. పాన్ నెంబర్, ఆధార్ నెంబర్‌తో పాటు ఇతర వివరాలు అందించాలి. ఒకవేళ వివరాలు సరిగ్గా లేనట్లయితే రిజిస్టేషన్ రద్దు అవుతుంది.

రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఎలా..?

ముందుగా మీరు అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. ఆ తర్వాత మీరు సెల్ఫ్ రిజిస్ట్రేషన్‌పై క్లిక్ చేయాలి. దీని తరువాత మీరు ఆధార్‌తో లింక్ చేయబడిన నెంబర్‌తో ఓటీపీ ద్వారా లాగిన్ కావాల్సి ఉంటుంది. ఆ తర్వాత మీరు ఆధార్ నెంబర్‌ను నమోదు చేసి ఓటీపీ ద్వారా ప్రక్రియను కొనసాగించాలి. మీ సమాచారం తెరపైకి వస్తుంది. మీరు దానిని అంగీకరించాలి.

మీరు సులభంగానే ఇశ్రమ్ పోర్టల్‌లోకి వెళ్లి లాగిన్ కావచ్చు. దీని కోసం ఎలాంటి డబ్బులు కట్టాల్సిన అవసరం లేదు. ఆధార్ లింక్డ్ మొబైల్ నెంబర్, ఆధార్ నెంబర్, బ్యాంక్ అకౌంట్ వివరాలు వంటివి ఉంటే సరిపోతుంది. సులభంగానే రిజిస్టర్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత యూఏఎన్ నెంబర్ వస్తుంది.

తాజాగా అసంఘటిత రంగ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పథకం వల్ల రూ.2 లక్షల ఉచిత ప్రమాద బీమా కూడా లభిస్తుంది. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షలు కుటుంబ సభ్యులకు వస్తాయి. ఒకవేళ ప్రమాదంలో అంగవైకల్యం సంభవిస్తే రూ.లక్ష అందిస్తారు. దీని కోసం మీరు ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం ఉండదు.

## ప్రజాపాలన దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మండల టిడిపి నాయకులు



కారంపూడి... జనవరి16..ప్రజాపాలన.. ప్రతినిధి : పట్టణంలోని ఆటోనగర్ సెంటర్ వద్ద ప్రజాపాలన దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన టిడిపి నాయకులు వారు మాట్లాడుతూ ప్రతినిత్యం సమాజంలో జరిగే వార్తలను ప్రజలకు అందజేస్తున్న ప్రజాపాలన దినపత్రిక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు పంగులూరు అంజయ్య మాజీ మండల అధ్యక్షుడు చప్పిడి రాము నరసరావుపేట పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ సురేష్ యాదవ్ మాజీ మండల తెలుగు యువత అధ్యక్షుడు బోల్నడీ మల్లికార్జునరావు టిడిపి చింతపల్లి అధ్యక్షులు గమిడి పూర్ణ కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షుడు కటికల బాలకృష్ణ టిడిపి మైనార్టీ నాయకులు మస్తాన్ జానీ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన జెడ్పిటిసి ఎంపీపీ సర్పంచ్




కారంపూడి... జనవరి 17..ప్రజాపాలన...ప్రతినిధి :పట్టణంలోని సచివాలయం నందు ప్రజాపాలన దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన జడ్పిటిసి షఫీ ఎంపీపీ మేకల శారద శ్రీనివాసరెడ్డి సర్పంచ్ ప్రమీలా భాయ్ తేజ నాయక్ వారు మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి ఒక్కటి వెలికి తీసి ప్రచారం చేస్తున్న ప్రజాపాలన దినపత్రిక కు వారి యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంగర సుబ్రహ్మణ్యం వైస్ సర్పంచ్ సురె అంకారావు ఎంపీటీసీ లింగయ్య బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ విద్యా కమిటీ చైర్మన్ ఆతుకూరి గోపి పేట సన్నిగండ్ల వైఎస్ఆర్సీపీ నాయకుడు జువాజి వెంకటేశ్వర్లు చింతపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సురే మోసయ్య వైఎస్ఆర్సీపీ నాయకుడు లక్ష్మీనారాయణ మైనార్టీ నాయకులు సాజన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన కారంపూడి ఆర్యవైశ్య సంఘం నాయకులు



కారంపూడి... జనవరి 17....ప్రజాపాలన...ప్రతినిధి :స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ప్రజాపాలన దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు వారు మాట్లాడుతూ ప్రజాపాలన దినపత్రిక మండలంలో జరిగే ప్రతినిత్యం వార్తలను ప్రజలకు తెలియజేస్తుందని ఈ పత్రిక దినదిన అభివృద్ధి చెందాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాపాలన రిపోర్టర్ సముద్రాల సాయి ఆకుల శ్రీనివాస రావు బవిరిశెట్టి రామారావు చితిరాల కోటేశ్వరరావు సురే సుబ్రహ్మణ్యం గుండా గోపి కొమ్మూరి కిషోర్ వెచ్చ ఉమా బచ్చు వెంకటేష్ కరాలపాటి సాయి కలవల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి పది నుంచి ఉదయం 5 గంటల వరకు నైట్ కర్ఫ్యూ : డీఎస్పీ



కావలి, జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి: కరోనా విస్తృతంగా వ్యాపిస్తున్న తరుణంలో పట్టణ ప్రజల దృష్ట్యా రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు కర్ఫ్యూ ఉంటుందని ప్రతి ఒక్కరు నిబంధనలను పాటించాలని నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు అని డీఎస్పీ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరోన కేసులు పెరుగుతున్న దృష్ట్యా కావలి సబ్ డివిజన్ 12 పోలీస్ స్టేషన్ ల పరిధిలో ప్రతి ఒక్కరూ కరోనా నిబంధనలు పాటించాలని తెలిపారు. మాస్కులు ధరించి భౌతిక దూరం పాటించి ప్రజలందరూ జాగ్రత్తగా వ్యవహరించి ఆరోగ్యాలను కాపాడుకోకోవాలని సూచించారు. ప్రతి దుకాణదారుడు కస్టమర్ల ఉష్ణోగ్రతను చెక్ చేయడంతో పాటు కరోనా పై అవగాహన కలిగించాలని చెప్పారు. వాహనదారుల ఖచ్చితంగా మాస్కు ధరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వారు కూడా మాస్కులు ధరించి రావాలని తెలియజేశారు.

## మహానేత విగ్రహాన్ని తొలగించటాన్ని సహించం... కుట్రదారులకు శిక్ష పడేలా చేస్తాం.: ఎంపీ శ్రీకృష్ణదవరాయలు.




నరసరావుపేట. ప్రజాపాలన : జొన్నలగడ్డ లో మహానేత విగ్రహాన్ని తొలగించడాన్ని సహించమని కుట్రదారులకు శిక్ష పడేలా చూస్తామని నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. సోమవారం దుర్మార్గుల దుశ్చర్యతో నర్సరావుపేట మండలంలోని, జొన్నలగడ్డ గ్రామంలో తొలగించబడిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం స్థానంలో..నూతన



విగ్రహాన్ని స్థాపించేందుకు జరిగిన భూమి పూజ కార్యక్రమంలో.. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు బొల్లా బ్రహ్మనాయుడు , మేరుగ నాగార్జున , కాసు మహేష్ రెడ్డి , జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ లాల్ పురం రాము , స్థానిక ముఖ్య నేతలు పాల్గొన్నారు. నరసరావుపేట నుండి జొన్నల గడ్డ గ్రామం వరకు జరిగిన ర్యాలీలో జనం పోటెత్తారు. బైక్ ర్యాలీతో కోలాహల వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. ప్రతిపక్షాల వారు వైఎస్సార్సీపీ ప్రభుత్వంపై బురదజల్లే యత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తూ.. హత్యా రాజకీయాలకు తెర లేపుతున్నారని దుయ్యబట్టారు. అవసరమైతే ప్రజలకు మంచి చేయటంలో ప్రతిపక్షాలు భాగం అవ్వాలని హితవుపలికారు. సంక్షేమ రాజ్యంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం వెలుగొందుతోందని, ప్రశాంతంగా పల్నాడు ఉందన్నారు. భూతులు తిడుతూ, అశాంతి పరిస్థితులు సృష్టించి మనుగడ సాగించాలనుకోవడం ప్రతిపక్షాలకు పరిపాటిగా మారిందని, ఇది వైఎస్సార్సీపీ నేతల నైజం కాదని.. ఆనాడు ప్రతిపక్షం లో ఉన్నా వైఎస్సార్సీపీ ప్రజా సమస్యలపై పోరాడిందని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ టెస్ట్ల సమాచారం ప్రజలకు తెలిసేది ఎలా...?

**బీజేపీ పట్టణ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు**



సత్తైనపల్లి. ప్రజాపాలన :సత్తెనపల్లి పట్టణంలో కరోన పరీక్షలు ఎక్కడ నిర్వహించేది స్పష్టమైన సమాచారం లేదు,సంబంధిత అధికారులు సమాచారాన్ని ప్రజలకు అందించాలి.సత్తెనపల్లి ప్రభుత్వవైద్యశాలలో ప్రజలకు కరోన పరీక్షలు తక్షణమే అందుబాటులో తేవాలి అని ప్రజల తరుపున సంబంధిత అధికారులను సత్తెనపల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము...సోమవారం ది 17.01.22వతేదీన మద్యాహ్నం 12.30 నిమిషాలకు ,తాడువాయి రాములు భవన్ నుంచి పట్టణ బీజేపీ అధ్యక్షుడ ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఒక ప్రక్క సత్తెనపల్లి పట్టణంలో మరియు పరిసర ప్రాంతాల్లో కరోనా కేసులు రోజు ,రోజుకు పెరుగుతున్నాయి.కరోన ఉన్నదో అనే అనుమానితులు పరీక్ష సత్తెనపల్లి పట్టణంలో పరీక్ష చేహించుకోవాలి అనేది ,ఎక్కడెక్కడ ఇవి చేస్తారు అనే స్పష్టమైన సమాచారాన్ని ప్రజలకు సంబందిత అధికారులు ఎప్పటికప్పుడు మీడియా ద్వారా సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాలి అని ,అంతేకాకుండా సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలలో కూడా వెంటనే పరీక్షలకు ఒక కేంద్రాన్ని అందించాలి అని, అలా లేకపోవడంతో ప్రజలు అధిక మొత్తాలు చెల్లించి ప్రవేటు ల్యాబ్ లపై ఆధారపడవలసి వస్తుంది అని అది నిరుపేద మరియు మధ్యతరగతి వారికీ పెనుభారం అవుతుంది దీన్ని నివారించేందుకు ప్రభుత్వ పరంగా పరీక్ష కేంద్రాలు పెంచాలి అని,అంతేకాకుండా అవసరమైనచోట మొబైల్ బస్ ల ద్వారా కూడా పరీక్షలు నిర్వహించాలి అని,ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయలోపం వలన మరియు కొందరు ప్రవేటు గా పరీక్షలు చేహించుకోవటంతో కరోన పాజిటివ్ అనే గణాంకాలు స్పష్టంగా ప్రభుత్వానికి అందకపోవడంతో ,వారిపై నిఘా లేక కొందరు వారి అవసరాల నిమిత్తం మాములు వ్యక్తులు లాగానే ప్రజల్లోకి రావటడంతో కరోన వ్యాప్తి త్వరితగతిన చెందుతుంది అని దివ్వెల అన్నారు. కరోన పరీక్షలు ప్రభుత్వవైద్యశాలలో కీ అందుబాటులో తేవాలి మరియు సంబంధిత అధికారులు ప్రవేటు ల్యాబ్ లపై కూడా గట్టి నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వారు చేసిన పరీక్ష వివరాలు ప్రభుత్వంనకు తెలియాలి లేకపోతే ప్రజలు ఇష్టానుసారంగా యధావిధిగా కరోన సోకిన కొందరు ప్రజల్లోకి వస్తూన్నారు కావున నియంత్రణ వ్యవస్థ ఉండాలి అని దివ్వెల అన్నారు.

## ఎస్సీ వర్గీకరణపైతాడో పేడో తేల్చుకొంటాం:మాదిగ విద్యార్థులు



చందర్లపాడు జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి:చం దర్లపాడు మండలం,కొడవటికల్లు పాతకాలనీలో మా దిగ విద్యార్థుల గ్రామ కమిటీ సమావేశం జరిగినది ఈ సమావేశంలో ఎమ్మెస్పీ జాతీయ నాయకులు దొండపా టి సుధాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ 27 యేం డ్ల సుదీర్ఘ వర్గీకరణ ఉద్యమం వర్గీకరణే కాక సమా జంలో మాదిగలకి ఎనలేని ఆత్మగౌరవాన్ని తెచ్చిపెట్టి న ఉద్యమం చివరి దశకు చేరుకున్నది కనుక ఈ చివ రిదశ ఉద్యమంలో మాదిగ విద్యార్థుల పాత్ర పోషించ వలసిన సమయం ఆసన్నమైనదని మాదిగ విద్యార్థు ల సత్తా సాటే విధంగా త్వరలో హైదరాబాద్ లో మా న్యశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వములో జరుప తలపెట్టిన మాదిగ విద్యార్థుల గర్జనను జయప్రదం చే యాలని కోరుతూ అన్ని గ్రామాలలో మాదిగ విద్యా ర్థుల కమిటీల ఎన్నికలు జరుగుచున్నవి కనుక మంచి కమిటీని అందించాలన్నారు.అనంతరం నూతన కమి టీని ఎన్నుకున్నారు అధ్యక్షునిగా కరిశే బాబు మాదిగ, ఉపాధ్యక్షునిగా చావల గోపి మాదిగ,ప్రధాన కార్యద ర్శిగా చావలఅఖిల్ మాదిగ,కార్యదర్శిగా చావల కోటి మాదిగ, కోశాధికారిగా అరిగెలశంకర్ మాదిగ,కా ర్యవ ర్గ సభ్యులుగా గుడిపాటి విల్సన్ మాదిగ,చావల సచి న్ మాదిగ,చావల అజయ్ మాదిగ,గుడిపాటి నవీన్ మాదిగ,మడుపల్లి వరుణ్ మాదిగ,చావల చిన్నారి మాదిగ,అరిగెల కార్తీక్ మాదిగ,చావల ప్రవీణ్ మాదిగ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు,ఈకార్యక్ర మంలో మాజీఎంపీటీసీ చావల శ్రీనివాసరావుమాదిగ,గుడిపాటి దాస్ మాదిగ,చావల తిరుపతిరావు మాదిగ, అరి గెలసూర్యనారాయణమాదిగ,మార్కపుడి నాగభూ షణం మాదిగ,మార్కపుడి నవీన్ మాదిగ, అరిగెల సాయికుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## స్పందనలో 11 వినతుల స్వీకరణ




నరసాపురం, జనవరి 17 (ప్రజాపాలన ప్రతినిధి) : స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అందిన సమస్యలకు నిర్ణీత సమయంలో సత్వర పరిష్కారం చూపాలలని సబ్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలనుండి 11 వినతులను సబ్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి వినతులను స్వీకరించి వాటిని స్వయంగా పరిశీలించి ఆయా సమస్యల సత్వర పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిపాలన అధికారి యస్.వి.సుబ్రహ్మణ్యం, కె.ఆర్.సి. తశీల్దార్ ఆర్.వి. కృష్ణారావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.




**ఎన్ సి సి జనరల్ రక్షణ మ్యాప్ రిడింగ్ ఆయుధ శిక్షణ ఆరోగ్య రక్షణ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో హవిల్దార్ చంద్ర బోస్ చీఫ్ ఆఫీసర్ మడక ప్రసాద్ ఫస్ట్ ఆఫీసర్ పి వి ఎన్ డి ప్రసాద్ పాల్గొన్నారు**

## సీతారాముల కళ్యాణం ఉత్సవంలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



నందిగామ జనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణ శివారులోని అనాసాగరం రామాలయంలో నిర్వహిం చిన శ్రీ సీతారాముల శాంతి కళ్యాణ ఉత్సవాలలో ఎ మ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పా ల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్య కర్తలు పాల్గొన్నారు


| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 18, జనవరి 2022

## అప్రమత్తతే ఆయుధం!

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కరోనా కేసులు మరోసారి పారాహుషార్ అంటున్నాయి. అమెరికా, ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, అర్జెంటీనా అధిక శాతం కేసులతో అతలాకుతలమవుతున్నాయి. మునుపటి కరోనా వేరియంట్ల కన్నా అనేక రెట్ల వేగంతో వ్యాపిస్తున్న ఒమిక్రాన్ దెబ్బతో ప్రపంచ వ్యాప్తంగా కేసులు వారం క్రితమే 30 కోట్లు దాటేశాయి. అన్ని దేశాల్లో కలిపి సగటున రోజూ 20 లక్షల పైగా కొత్త కేసులొస్తున్నాయి. అమెరికాలో ఒకే రోజు ప్రపంచ రికార్డు స్థాయిలో 13.5 – 15 లక్షల దాకా కేసులు రావడం అక్కడి తీవ్రతకు దర్పణం. నూరేళ్ళ క్రితం 1918లో వచ్చిన స్పానిష్ ఫ్లూతో 5 కోట్ల మంది ప్రాణాలు కోల్పోగా, కరోనా ఈ రెండేళ్ళలో 55 లక్షల పైచిలుకు మందిని పొట్టనబెట్టుకుంది. ఒక్క భారత్‌లోనే మరణాలు 5 లక్షలకు చేరువవుతున్నాయని గణాంకాలు. పరీక్షలు అంతంత మాత్రంగా చేస్తున్నా, తాజా మూడో వేవ్‌లో మనదేశంలోనూ ఒకే రోజున కేసుల నమోదు 2.5 లక్షలకు ఎగబాకడం గమనార్హం. గత మే తర్వాత ఈ స్థాయిలో కేసులు రావడం ఇదే తొలిసారి. అందుకే, రానున్న పండుగలు, ఉత్సవాల నేపథ్యంలో అప్రమత్తత అవసరమని ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ గురువారం సమీక్షా సమావేశం గుర్తు చేసింది. డెల్టాతో పోలిస్తే ఒమిక్రాన్ వల్ల మరణాలు ప్రపంచవ్యాప్తంగా తక్కువే అంటున్నా, భారీ సంఖ్యలో కేసులు వస్తుండడంతో అమెరికా సహా అన్నిచోట్లా ఆరోగ్య వ్యవస్థలపై ఒత్తిడి పడుతోంది. మన దేశం మొత్తం మీద డిసెంబర్ ఆఖరులో 1.1 శాతమే ఉన్న పాజిటివిటీ రేటు ఇప్పుడు 11 శాతం దాటేసింది. 300 జిల్లాల్లో వారం వారీ పాజిటివిటీ రేటు పైపైకి పాకేస్తోంది. పార్లమెంటు సిబ్బంది కావచ్చు, పోలీసులు కావచ్చు, ఉస్మానియా – గాంధీ లాంటి ఆస్పత్రుల్లో డాక్టర్లు కావచ్చు, ఐఐటీ హైదరాబాద్‌లో విద్యార్థులు కావచ్చు – ఒక్కసారిగా పదులు, వందల సంఖ్యలో కరోనా బారిన పడుతున్నట్టు వస్తున్న వార్తలు ఆందోళనకరం. టీకా రెండు డోసులు వేసుకున్నా సరే, జన సమూహాలతో కలసి తిరగడం, అశ్రద్ధ వహించడం కారణాలవుతున్నాయి. అందుకే, కేంద్రం తాజా పరిస్థితిపై దృష్టి పెట్టింది. ఆస్పత్రుల్లో 2 రోజులకు సరిపడా ఆక్సిజన్ నిల్వలు ఉంచుకోమంది. రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ గురువారం సమీక్షా సమావేశం జరపాల్సి వచ్చింది. ఇప్పటికైతే మన దగ్గర ఆస్పత్రి పాలవుతున్న రోగులు, మరణాలు, ఆక్సిజన్ అవసరం అన్నీ తక్కువగానే ఉండడం ఓ శుభవార్త. అది చూసి, చాలామంది తాజా వేరియంట్‌ను సాధారణ జలుబుగా భావించి, అశ్రద్ధ చేస్తున్నారు. అదో ఇబ్బంది. ఒమిక్రాన్‌ను మామూలు జలుబు లాగా భావిస్తే తిరకాసేనని నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే పాల్ హెచ్చరించాల్సి వచ్చింది. కాగా, దేశంలో విజృంభిస్తున్న ఈ కరోనా మూడో వేవ్ మరో 2 నుంచి 8 వారాల్లో గరిష్ఠ స్థాయికి చేరుతుందని నీతి ఆయోగ్ అంచనా. అందరూ అప్రమత్తం కావాల్సిన మాట అది. పరిస్థితులు ఇలా ఉన్నా సరే, పార్టీలు పాదయాత్రలనూ, ప్రభుత్వాలు ధార్మిక ఉత్సవాలనూ కొనసాగిస్తూ, ప్రజల ప్రాణాల కన్నా ఓటు బ్యాంకు రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తుంటే ఏమనాలి? 44 శాతం మేర కేసులు పెరిగిన కర్ణాటకలో కాంగ్రెస్ నేతలు వేలాది జనంతో చేపట్టిన పాదయాత్ర ఇందుకు ఓ మచ్చుతునక. చివరకు అధిష్ఠానం జోక్యంతో గురువారం ఆ యాత్రకు బ్రేకు పడింది. భారత్‌లో కరోనాకు టీకా మొదలుపెట్టి, మరో మూడు రోజుల్లో ఏడాది పూర్తవుతోంది. ఇప్పటి వరకు దేశంలోని అర్హులలో 92 శాతానికి ఒక డోస్ వేయగలగడం సంతోషకరమే. కానీ, ఇప్పటికీ రెండో డోసు పూర్తి కాని వారి సంఖ్య గణనీయం. 15 నుంచి 18 ఏళ్ళ వారికి ఈ నెల 3న మొదలుపెట్టాక, 3 కోట్ల మందికి టీకాలేయడం బాగానే ఉంది. నిర్ణయం కాస్తంత ఆలస్యమైతేనేం... వృద్ధులకూ, ఇతర వ్యాధిపీడితులకూ 'ముందు జాగ్రత్త' మూడో డోసూ వేస్తున్నాం. కానీ, అనేక లోటుపాట్లున్నాయి. దేశంలోని 13.7 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు టీకాలేయాలనుకుంటే, ఇప్పటికీ 1.2 కోట్ల మందికి కనీసం ఒక డోసైనా పడలేదు. 15 ఏళ్ల లోపు పిల్లలకు ఇంకా టీకాల్లేవు. దేశంలో ఉండవలసిన దాని కన్నా 10 లక్షల మంది తక్కువ డాక్టర్లున్నారు. ఇలాంటి చోట ఆరోగ్య వ్యవస్థ కుప్పకూలితే అంతే సంగతులు. కాబట్టి, ఆ పరిస్థితి రాకుండా చూసుకోవడమే తెలివైన పని. ఆఫ్రికా లాంటి దేశాల్లో 20 శాతం జనాభాకే టీకాలందితే, అల్పాదాయ దేశాల్లో నేటికీ 10 శాతం కన్నా తక్కువ మందికే ఒక డోసు టీకా పడిందన్నది గమనార్హం. డెల్టా, ఒమిక్రాన్‌ల వెంట కొత్తగా డెల్టాక్రాన్ పేరు ప్రపంచంలో వినపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని జాగ్రత్తలూ తీసుకోక తప్పదు. ముందు జాగ్రత్త, కరోనా నిరోధంలో క్రియాశీలత, సమష్టి పోరాటం ముఖ్యమన్న మోదీ మాటలు మదిలో నిలుపుకోవాల్సినవే. కోవిడ్‌తో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దాదాపు 3 లక్షల కోట్ల డాలర్లు (రూ. 223 లక్షల కోట్లు) నష్టపోతుందని లెక్కిస్తున్న వేళ మన ఆర్థిక వ్యవస్థ పూర్తి లాక్డౌన్‌ను భరించే పరిస్థితి లేదు గనక, స్థానికంగా మైక్రో కంటైన్మెంట్ జోన్లతో వ్యాప్తిని అరికట్టడం ముఖ్యం. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్‌లు ఘడియకో మాట, పూటకో ప్రోటోకాల్ చెబుతున్న వేళ మన చేతిలోనే ఉన్న అస్త్రాలైన మాస్కులు ధరించడం, టీకా వేయించుకోవడంలో అలక్ష్యం అసలే వద్దు. ఎందుకంటే, మనం ఊహించని రీతిలో ప్రవర్తిస్తూ, విరుచుకు పడడమే జిత్తులమారి వైరస్‌ల లక్షణం. నూరేళ్ళ క్రితంతో పోలిస్తే నాలుగు రెట్లు ఎక్కువ జనాభాతో, ప్రపంచమే ఓ కుగ్రామమైన వేళ జాగ్రత్తగా ఉండాల్సింది మనమే!

# ఆర్థిక వృద్ధిబాటలో అవరోధాలు



ఆర్థికవ్యవస్థపై కోవిడ్–19 మహమ్మారి థర్డ్ వేవ్ ప్రభావాన్ని ఎదుర్కోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెను సవాలుగా మారనుంది. కాంట్రాక్ట్ లేబర్‌ని ఎక్కువగా కొనసాగించే రంగాలు ఇప్పటికే ప్రమాదకర పరిస్థితుల్లో కూరుకుపోతున్నాయి. మరోవైపున నెలవారీ జీఎస్టీ రాబడులు గత ఆరునెలలుగా లక్ష కోట్ల రూపాయలకు పైనే వసూలు కావడం, విదేశీ మారక చెల్లింపు నిల్వలు రికార్డు స్థాయికి చేరుకోవడం, ఎగుమతులు పుంజుకోవడం వంటి అనేక సానుకూల ఆర్థిక సూచికలు ఈ 2022వ సంవత్సరంలో దేశాన్ని ముందుకు తీసుకుపోవచ్చు. అయితే ఈ సానుకూలతల మధ్యన కూడా కొనసాగుతున్న ఇతర ఆర్థిక దౌర్బల్యాలు మన అభివృద్ధి చక్రాన్ని వెనక్కు లాగే ప్రమాదముంది. నిరుద్యోగితా రేటు, పెరుగుతున్న చమురు ధరలు, ద్రవ్యోల్బణపు ఒత్తిళ్లు అనేవి... ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ ప్రయత్నాలకు గండి కొట్టే అవకాశం ఉంది. రాబోయే నెలల్లో మన ఆర్థిక వ్యవస్థ వరుస సవాళ్లను ఎదుర్కొంటుందనడంలో సందేహమే లేదు. మహమ్మారి కారణంగా ఉత్పన్నమైన ఆర్థిక మాంద్యం నుంచి దేశం బయట పడుతున్నట్లు కనిపిస్తుండగా, ఆర్థిక వ్యవస్థకు తొలి సవాలు ఇప్పటికే ఎదురవడం చూస్తున్నాం. దేశం కోలుకుంటున్న ప్రక్రియను శక్తిమంతంగా అడ్డుకునేలా కొత్త కోవిడ్ వేరియంట్ ఒమిక్రాన్ దూసుకొచ్చింది. ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కోలుకుంటున్న పరిస్థితులు తగ్గుముఖం పట్టి, దాని పునరుద్ధరణ ప్రక్రియ అసమాన స్థితిలోకి వెళుతుండటం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి. అయితే కొత్త వేరియంట్ లక్షణాలు ప్రమాదకరం కాదనీ, గతంలోని డెల్టా రకంతో పోలిస్తే ఒమిక్రాన్ దశలో ఆసుపత్రుల పాలయ్యేవారి సంఖ్య, మరణాల సంఖ్య తక్కువగా ఉంటుందనీ నిపుణులు హామీ ఇస్తున్నారు. కానీ చాలామంది ప్రజలతోపాటు ప్రత్యేకించి ఆరోగ్య సిబ్బంది కూడా ఒమిక్రాన్ ప్రభావానికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉన్నందున, వైద్య మౌలిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదముంది. దేశవ్యాప్తంగా సెలవుల్లో అసంఖ్యాకంగా ప్రజలు మార్కెట్లకు పోటెత్తుతుండడం చూస్తున్నప్పుడు ఆందోళన కలుగకమానదు. కోవిడ్–19 మహమ్మారి థర్డ్ వేవ్ రూపంలో ప్రారంభ దశలోనే ఉన్నప్పటికీ, ముమ్ముందు ఇది తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంది. ఆర్థికవ్యవస్థపై దాని తక్షణ ప్రభావాన్ని ఎదుర్కోవడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ 2022వ సంవత్సరంలో కీలక సవాలుగా మార నుంది. థర్డ్ వేవ్ ఇప్పటికే తొలి దెబ్బ తీసింది. లక్షలాది మంది ఉద్యోగులను నియమించుకునే రెస్టారెంట్, హోటల్ పరిశ్రమ మరో సారి తిరోగమన బాట పట్టాల్సి ఉంటుంది. కరోనా మహమ్మారి పూర్వ స్థాయిని ఇప్పుడిప్పుడే అందుకుంటున్న విమానయాన రంగం మళ్లీ టేకాఫ్‌కు నోచుకోని పరిస్థితిని ఎదుర్కొంటోంది. నియత, అనియత రంగంలో విస్తృతంగా ఉంటున్న ఆతిథ్య రంగం స్పష్టంగా నిరాశా జనకమైన భవిష్యత్తును ఎదుర్కొంటోంది. 2020 మార్చి నెల నుంచి మహమ్మారి ధాటికి బాగా పెరిగి పోయిన నిరుద్యోగ సమస్య మళ్లీ సమాజాన్ని అతలాకుతలం చేయ నుంది. కోవిడ్ వైరస్ దాడి చేయకముందే చాలా రంగాల్లో ఉపాధి అవకాశాలు నిరాశను కలిగించే స్థాయికి చేరుకున్నాయి. అప్పట్లో లాక్ డౌన్ తర్వాత ఇది తీవ్ర సంక్షోభంగా మారిపోయింది. గత ఏడాది డిసెంబర్ నాటికి దేశంలో నిరుద్యోగ రేటు నాలుగు నెలల్లో అత్యధిక స్థాయికి, అంటే 7.9 శాతానికి పెరిగిందని భారత ఆర్థికరంగా పర్య వేక్షణా కేంద్రం (సీఎమ్ఐఈ) తాజా డేటా పేర్కొంది. ఇంత సంక్షోభ సమయంలోనూ ఆశలు రేపే విషయం ఏమిటంటే, ఉపాధి కల్పనకు సంబంధించి పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాలు మెరుగ్గా కొనసాగాయి. అయితే చాలామంది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి ఉపాధి పథకాలపైనే ఆధారపడటంతో గ్రామీణ ఉపాధి రంగంలో నాణ్యత పేలవ స్థాయిలోనే కొనసాగింది. మరో మాటలో చెప్పాలంటే పట్టణ ప్రాంతాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు తగ్గి పోతుండగా, అనిపుణ రంగంలో ఎక్కువగా ఉపాధి అవశాలు లభిస్తున్నాయని సీఎమ్ఐఈ డేటా చెబుతోంది. చేదు వాస్తవం ఏమిటంటే దేశంలోని ఉపాధి అవకాశాల్లో అత్యధిక భాగం అసంఘటిత రంగంలో ఉండటమే! 2020వ సంవత్సరంలో లాక్ డౌన్ తర్వాత గ్రామీణ ప్రాంతాల్లోని తమ స్వస్థలాలకు వెళ్లిపోయిన వలస కార్మికుల్లో చాలామంది, పట్టణ ప్రాంతాల్లో పని చేయడానికి తిరిగి రాలేదు. సెకండ్ వేవ్ మొదలైనప్పటి నుంచి ఆయా సంస్థలు సిబ్బందిని నియమించుకునే విషయమై ఊగిసలాడుతున్నందున తగినంతమంది కార్మికులు అందుబాటులో లేకుండా పోయారు. కరోనా మహమ్మారి సమయాల్లో కంటే పరిస్థితులు ఇప్పుడు మెరుగ్గా ఉన్నాయని, పలు ఆర్థిక సూచికలను ప్రస్తావిస్తూ పేర్కొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉపాధి అవకాశాల గురించి మాత్రం ప్రస్తావించలేదు. వాస్తవానికి, నిరుద్యోగితా స్థాయిలను గణనీయంగా తగ్గించనంతవరకు, సామాజిక నిచ్చెన చివరి మెట్లపై నిలుచున్న వారిని ఉపాధి రాహిత్యం వెంటాడుతూనే ఉంటుందని గ్రహించాలి. అంతర్జాతీయ చమురు ధరల పెంపుదల ఎంతో ఆందోళనను కలిగిస్తోంది. బెంచ్ మార్క్ అయిన బ్రెంట్ ముడి చమురు గత అక్టోబర్‌లో బ్యారెల్‌కు 86 డాలర్ల మేరకు పెరిగి ఆర్థిక వ్యవస్థకు చుక్కలు చూపించింది. చమురు వినియోగంలో 80 శాతం వరకు దిగుమతులపైనే మన దేశం ఆధారపడుతున్న సంగతి తెలిసిందే. ఒమిక్రాన్ భయాల కారణంగా చమురు ధర కాస్త తగ్గుముఖం పట్టినట్లు మార్కెట్ సంకేతాలు చూపుతోంది. ఒమిక్రాన్ వేరియంట్ లక్షణాలు ప్రస్తుతానికి ప్రమాదకరంగా కనిపించనప్పటికీ వైరస్ బారిన పడుతున్న వారి సంఖ్య పెరిగి పోతోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఇది తక్షణం విచ్ఛిన్నపరచకపోవచ్చు కానీ చమురు ధరలు మాత్రం మళ్లీ పెరిగే అవకాశం ఉంది. ఇటీవలి నెలల్లో అధికంగా పెరిగిన చమురు ధరలు దేశ కరెంట్ అకౌంట్‌ను తీవ్రంగా ప్రభావితం చేశాయి. గత జూలై నుంచి సెప్టెంబర్ వరకు రెండో త్రైమాసికంలో ఇది మిగులు నుంచి లోటుకు దారితీసింది. అంతకు ముందటి త్రైమాసికంలో మన వాణిజ్య లోటు 30.7 బిలియన్ డాలర్ల నుంచి 44.4 బిలియన్ డాలర్లకు పెరగడమే దీనికి కారణం. ఇలా లోటు పెరగడం అనేది తక్షణం ప్రమాదకరం కాకపోవచ్చు. ఎందుకంటే చమురేతర దిగుమతుల పెరుగుదల కారణంగా ఆర్థిక వ్యవస్థ కాస్త ఉత్తేజితమైంది. అయితే చమురు దిగుమతుల వ్యయంలో పెరుగుదల కొనసాగుతుండటం సమస్యాత్మకమే అవుతుంది. ప్రత్యేకించి వ్యాక్సినేషన్లు, మౌలిక సౌకర్యాల కల్పనలో, గ్రామీణ ఉపాధి పథకాల్లో పెట్టుబడులు వంటి కీలక రంగాలకు ప్రభుత్వ ఆదాయాన్ని కేటాయించాల్సి ఉన్న సమయంలో... చమురు దిగుమతుల వ్యయం పెరగడం దేశానికి క్షేమకరం కాదు. వినియోగదారీ ధరల సూచీ పైపైకి ఎగబాకుతున్నందున, ప్రపంచ చమురు ధరలు పెరుగుతున్న వేళ ద్రవ్యోల్బణపు ఒత్తిళ్లు మరింతగా ఎక్కువవుతాయి. మన విధాన నిర్ణేతలు పరిష్కరించాల్సిన మరొక పెను సవాలు ద్రవ్యోల్బణమే. అంతర్జాతీయ చమురు మార్కెట్లు ఇప్పటికీ అస్థిరంగా ఉంటున్నందున చమురు ధరల పెంపుదల వల్ల మరింతగా పెరగనున్న ధరలను నిర్వహించడం కష్టమే. ద్రవ్యోల్బణానికీ, వృద్ధిని ప్రోత్సహించడానికీ మధ్య సమతౌల్యం సాధించాల్సిన అవసరం రిజర్వ్ బ్యాంక్‌ను అనిశ్చితిలోకి నెడుతోంది. అనేక దేశాల్లో బ్యాంకులు కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయి. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం ద్రవ్యోల్బణం ఇప్పుడు కనీవినీ ఎరుగని స్థాయులకు చేరడం గమనార్హం. దీనివల్ల సరళీకృత ద్రవ్య విధానాలు అంపశయ్య ఎక్కే పరిస్థితి ఉంటుంది. అయితే 2022లో కొన్ని సానుకూల ఆర్థిక సూచికలు దేశాన్ని ముందుకు తీసుకుపోయే సూచనలు కనబడుతున్నాయి. నెలవారీ జీఎస్టీ రాబడులు గత ఆరునెలలుగా ప్రతినెలా లక్ష కోట్ల రూపాయలకు పైనే వసూలవుతున్నాయి. పైగా మన విదేశీ మారక చెల్లింపు నిల్వలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గత ఆరునెలల్లో పదివేల అంకుర సంస్థల ఆవిర్భావంతో దేశీయ ఎగుమతులు బాగా పుంజుకున్నాయి. అదే సమయంలో... ఇన్ని సానుకూలతల మధ్యన కూడా కొనసాగుతున్న ఇతర ఆర్థిక దౌర్బల్యాలు మన అభివృద్ధి చక్రాన్ని వెనక్కు లాగే ప్రమాదముంది. కాంట్రాక్ట్ లేబర్‌ను ఎక్కువగా కొనసాగించే విభాగాల్లో మందకొడితనానికి కారణమవుతున్న నిరుద్యోగితా రేటు, పెరుగుతున్న చమురు ధరలు, ద్రవ్యోల్బణపు ఒత్తిళ్లు అనేవి... ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ ప్రయత్నాలకు, ప్రజారాశుల సంక్షేమాన్ని మెరుగుపర్చడానికి గండి కొడతాయి. కాబట్టి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జొకోవిచ్ లడాయి

కరోనా అనంతర ప్రపంచంలో దేశాల మధ్య తలెత్తగల విభేదాల గురించి నిపుణులు కొన్నాళ్లక్రితం చేసిన హెచ్చరికలు నిజమయ్యాయి. టెన్నిస్ చాంపియన్ జొకోవిచ్ వ్యవహారం ఆ విభేదాలను బయటపెట్టింది. ఈ నెల మొదట్లో ఆస్ట్రేలియా ఓపెన్‌లో పాల్గొనేందుకు వచ్చిన జొకోవిచ్‌ను ఆ దేశ సరిహద్దు భద్రతా దళం అడ్డగించింది. అతని వీసా రద్దయినట్టు ప్రకటించి, వెనక్కు పంపించేందుకు ప్రయత్నించింది. దానికి ముందు బోలెడు ప్రశ్నలతో వేధించింది. దీన్ని అక్కడి న్యాయస్థానం ఈ నెల 10న తోసిపుచ్చి జొకోవిచ్‌ను అనుమతించింది. కానీ ఆస్ట్రేలియా ప్రభుత్వం శుక్రవారం మరోసారి వీసాను రద్దు చేసింది. మూడేళ్ల నిషేధం విధించేందుకు సిద్ధపడుతోంది. ఈ మొత్తం వ్యవహారంపై జొకోవిచ్ అభిమానులతోపాటు అతని మాతృదేశమైన సెర్బియా కూడా తీవ్రంగానే స్పందించడం గమనించదగ్గ అంశం. జొకోవిచ్ ఇప్పటికి తొమ్మిదిసార్లు ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్ గెల్చుకున్నాడు. పదోసారి సైతం సొంతం చేసుకొనేందుకు తగిన అనుమతులతోనే అడుగుపెట్టాడు. ఇతర టెన్నిస్ దిగ్గజాలైన నాడల్, రోజర్ ఫెదరర్‌లకు భిన్నంగా మైదానంలోనూ, వెలుపలా తన దురుసు ప్రవర్తనతో జొకోవిచ్ పలుమార్లు విమర్శలు ఎదుర్కొన్నాడు. కానీ కరోనా వ్యాక్సిన్ విషయంలో అతని అభిప్రాయాలు ఎక్కువమందికి మింగుడుపడనివి. అవి ఎందుకూ పనికిరావనీ, పైపెచ్చు ఆరోగ్యానికి హాని కలిగిస్తాయనీ అతని నిశ్చితాభిప్రాయం. సైన్సును కూడా జొకోవిచ్ కొట్టిపారేస్తాడు. అయితే ప్రస్తుత వివాదం వ్యాక్సిన్‌పై కాదు. ఈమధ్యే కోవిడ్ వచ్చి తగ్గిందని, కనుక వ్యాక్సిన్ నుంచి మినహాయింపు ఇవ్వాలంటున్నాడు. కానీ కోవిడ్ వచ్చిందని చెబుతున్న తేదీల్లో అతను వివిధ కార్యక్రమాల్లో మాస్క్ సైతం లేకుండా పాల్గొన్నట్టు చూపే వీడియోలున్నాయి. వ్యాక్సిన్‌ల విషయంలో వ్యతిరేకత ప్రదర్శించేవారు ప్రపంచవ్యాప్తంగా గణనీయంగానే ఉన్నారు. కానీ జొకోవిచ్ లాంటి సెలబ్రిటీ ఆ మాట అంటే దానికుండే ప్రభావం వేరు. నిజానికి వ్యాక్సిన్ల పని తీరుపై శాస్త్రవేత్తల అంచనాలకూ, వాస్తవ పరిస్థితులకూ పొంతన లేని స్థితి ఉండటం ఎవరూ కాదనలేనిది. వైరస్ కారణంగా తలెత్తే వ్యాధులను ఎదుర్కొనే క్రమంలో ఇది వింతేమీ కాదు. కొరకరాని కొయ్యలాంటి కరోనా సంపూర్ణంగా అర్థం కావడానికి, దాన్ని పూర్తి స్థాయిలో అదుపు చేయడానికి మరికొంత సమయం పట్టినా ఆశ్చర్యంలేదు. మొత్తం జనాభాకు రెండు డోస్‌ల వ్యాక్సిన్‌లతోపాటు బూస్టర్ డోస్ కూడా అందించిన ఇజ్రాయెల్ వంటి దేశాలను ఈ మహమ్మారి పోకడ అయోమయంలోకి నెట్టింది. తాజాగా ఒమిక్రాన్ కేసులు పెరుగుతుండటంతో అక్కడి జనాభాకు నాలుగో డోస్ కూడా ఇవ్వకతప్పడం లేదు. బూస్టర్ డోస్ సైతం వేయించుకున్నవారిని మాత్రమే అనుమతించిన ప్రదేశాల్లో కూడా ఒమిక్రాన్ వ్యాప్తి చెందుతున్నట్టు పలు దేశాల్లో గుర్తించారు. అందుకే మనతోపాటు అనేక దేశాలూ పౌరులకు మరోసారి వ్యాక్సిన్లు ఇచ్చే పనిలో పడ్డాయి. అయితే జొకోవిచ్ వ్యవహారం పూర్తిగా వ్యాక్సిన్‌కు సంబంధించిందేనా, కాదా అనే అంశంలో ఎవరి అభిప్రాయాలు వారికున్నాయి. వచ్చే మే నెలలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మారిసన్ కావాలని దీన్నొక సమస్యగా మార్చారన్న ఆరోపణలున్నాయి. ఆ సమయానికల్లా ఒమిక్రాన్ కేసుల సంఖ్య పెరిగితే, జొకోవిచ్ విషయంలో కఠినంగా ఉన్న తనకు అది లాభిస్తుందన్న అభిప్రాయం ఉందంటున్నారు. కరోనా నియంత్రణకు అనుసరించే విధానాలు ప్రపంచమంతటా ఒకే మాదిరి లేవు. అలాంటి ప్రొటోకాల్ అవసరమని అనేక దేశాలు చాన్నాళ్లుగా కోరుతున్నాయి. అయినా పట్టించుకునేవారు లేరు. ఆస్ట్రేలియా ప్రస్తుత వీసా నిబంధనలు అత్యంత కఠినంగా ఉంటాయి. తన పౌరులతోపాటు విదేశాలనుంచి వచ్చేవారి విషయంలోనూ ఆస్ట్రేలియా చాలా నిర్దయగా ఉంటుందన్న పేరుంది. అక్కడ వివిధ రాష్ట్రాల మధ్య కూడా వ్యత్యాసాలున్నాయి. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో అడుగుపెట్టినవారు పశ్చిమ ఆస్ట్రేలియాకు లేదా విక్టోరియాకు వెళ్లాలనుకుంటే మధ్యలో ప్రతి రాష్ట్రంలోనూ క్వారంటైన్ పాటించక తప్పదు. ఇలా పాటిస్తూ గమ్యస్థానం చేరాలంటే ఒకటి రెండు నెలలు పడుతుంది. విదేశీయుల సంగతలా ఉంచి వేరే దేశాల్లో చిక్కుబడిన పౌరులు స్వదేశం రావడానికి కూడా అవకాశంలేని స్థితి ఏర్పడింది. అలాగని క్వారంటైన్ కేంద్రాలు సక్రమంగా ఉంటున్నాయన్న నమ్మకం లేదు. మెల్‌బోర్న్‌లోని ఒక క్వారంటైన్ కేంద్రం దేశంలో కరోనా రెండో దశ వ్యాప్తికి ప్రధాన కారణమైందని తేల్చారు. ఇప్పుడు జొకోవిచ్‌ను ఆ కేంద్రంలోనే ఉంచారు. తమ పౌరులు సురక్షితంగా ఉండాలని, అందుకు అనువుగా విదేశీయులను నియంత్రించాలని ఆస్ట్రేలియా భావిస్తే తప్పుబట్టాల్సిన అవసరం లేదు. కానీ ప్రపంచీకరణ తర్వాత దేశాలమధ్య రాకపోకలు పెరిగిన వర్తమానంలో ఇది అంత సులభమేమీ కాదు. ఆ మాదిరి ఆంక్షలు దేశాల మధ్య అపోహలకూ, అపార్థాలకూ దారితీస్తాయి. అవి ముదిరి వైరంగా కూడా మారొచ్చు.

## రక్తదానం చేద్దాం... సాటి మనుషుల ప్రాణాలు కాపాడదాం.. మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు




చిలకలూరిపేట:( ప్రజా పాలన)తెలుగు వారి ఆత్మగౌరవం అన్న నందమూరి తారకరామారావు 26వ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి , తెలుగుదేశం పార్టీ రాష్ట్రఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో పట్టణ లోని ప్రత్తిపాటి గార్డెన్స్ న%శీ%దు మంగళవారం ఉదయం 8:00 గంటలకు జరగబోవు రక్తదానం శిబిరంలో పాల్గొని రక్తదానం చేద్దాం సాటి మనుషుల ప్రాణాలు కాపాడుకొందాం అని పిలుపు నిచ్చారు.రక్తదాన శిబిరంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు,అన్నగారి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రత్తిపాటి పుల్లారావు కోరారు.

**ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: పట్టణ ప్రధాన కార్యదర్శి సమద్ ఖాన్**

స్వర్గీయ "నందమూరి తారక రామారావు" 26 వ వర్ధంతి సందర్భంగా చిలకలూరిపేట పట్టణంలో పలు కార్యక్రమాలు జరుగును.మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా విచ్చేసి పత్తిపాటి గార్డెన్ లో రక్తదాన శిబిరం ప్రారంభించి అనంతరం యనార్టీ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి,అనంతరం పట్టణంలోని పలు చోట్ల అన్నగారి విగ్రహాలకు నివాళులర్పించెదరు. కావున,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఉదయం 8-00 గంటలకు ప్రత్తిపాటి పుల్లారావు ఇంటి వద్దకు చేరుకోవాలని టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్ తెలిపారు.

## రాజకీయాలకు అతీతంగా పలు సేవా కార్యక్రమాలు చేసిన ప్రమీల: మొండితోక బ్రదర్స్



నందిగామ 17 జనవరి ప్రజా ఎా ల న ప్రతినిధి:నంది గామ మండల మాజీ ఎంపీపీ కోవెలమూడి ఎా ం క ట నారాయణ మాతృమూర్తి మాజీ జడ్పీటిసి సభ్య రా లు కోవెలమూడి ప్రమీల సంస్మరణ కార్యక్రమం లో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ,ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిచా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవెలమూడి ప్రమీల రాజకీయలకు అతీతంగా సేవ దృక్పథంతో ప లు సేవా కార్యక్రమాలు నిర్వహించారని ,అదేవిధంగా మేము నందిగామ రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుం డి కోవెలమూడి వెంకటనారాయణ కుటుంబ సభ్య లు అందించిన సహాయ సహకారాలు మరువలేనివ న్నారు ,మృదుస్వభావి అయిన కోవెలమూడి ప్రమీ లమ్మ మృతి చెందటం బాధ కలిగించిందని ,ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలి పారు.ఈ కార్యక్రమంలో మాజీ హెూంశాఖ మంత్రి వ ర్యులు వసంత నాగేశ్వరరావు, జగ్గయ్యపేట శాసనస భ్యులు సామినేని ఉదయభాను ,మైలవరం శాసనస భ్యులు వసంత కృష్ణ ప్రసాద్ ,పెడన శాసనస భ్యులు జోగి రమేష్ ,దేవినేని అవినాష్ , బొప్పన భవ కు మార్ ,ఆర్టీసీ చైర్మన్ తాతినేని పద్మావతి, జిల్లా కెడి సీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు మరియు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇళ్లు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



నందిగామ జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి:జగ్గయ్య పేట నియోజకవర్గం నందిగామ మండలం మాగల్లు గ్రామంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాల్లో పేదలంద రికీ ఇల్లు పథకం లో భాగంగా జగనన్న కాలనీకి చెం దిన బెల్లంకొండ కిషోర్ గారికి మంజూరు అయిన స్థ లంలో ఇళ్ళు నిర్మించి గృహప్రవేశ కార్యక్రమనికి ము ఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్య పేట శాసనసభ సభ్యుల.సామినేని ఉదయభానుపా ల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నవ రత్నాల్లో పేదలందరికీ ఇల్లు ఎంతో ఆదర్శవంతమైన పథకమని రాష్ట్రంలో ఇళ్ళు లేనివారు ఉ ండకూడదనే ధ్యేయంతో పేద,మధ్య తరగతి కుటుంబాల సొంతిం టి కల నిజం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శం అని అన్నారు కొద్దిరో జుల కిందట మాగల్లు గ్రామంలో జగనన్న ఇళ్ల ని ర్మా ణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ఇళ్ల నిర్మాణా లను త్వరతగతిన ఎవరైతే పూర్తిచేస్తారో వారికి ప దివేల రూపాయలు పారితోషికం ఇస్తామని మాట ఇ చ్చానని ఇచ్చిన మాటకు కట్టుబడి ఈరోజు ఇంటి ని ర్మాణ పనులను పూర్తి చేసిన బెల్లంకొండ కిషోర్ కు ప దివేల రూపాయలు ఇస్తున్నానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చెర్మెన్ తన్నీరు నాగేశ్వ రరావు, బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్,సర్పంచ్ ఆశాజ్యోతి, గ్రామ ప్రముఖనాయకులు,కార్యకర్తలు త దితరులు పాల్గొన్నారు.

## మాలే శివన్నారాయణ మృతికి కారకులైన నిందితులను అరెస్టు చేసిన పోలీసులు



బాపట్ల ప్రజాపాలన : బాపట్ల సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో సోమవారం డిఎస్పీ ఏ శ్రీనివాసరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాపట్ల సబ్-డివిజన్, పొన్నూరు రూరల్ సర్కిల్ పరిధిలోనున్న పెదనందిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కొప్పర్రు గ్రామానికి చెందిన, ఈ కేసులో మృతుడైన మరియు ఎస్సీ సామాజిక వర్గీయుడు మాలే శివన్నారాయణ తండ్రి లేటు శ్రీరాములు, వయస్సు షుమారు 45 సం.లు, మాల అనునతని మైనారిటీ తీరని కుమార్తె కు అదే గ్రామానికి చెందిన మరియు బీసీ సామాజిక వర్గీయడు మరియు పిచ్చిగుండ్ల కులంకు చెందిన గుమ్మడి వెంకటేశ్వ ర్లు, తండ్రి లేటు నాగేశ్వరరావు అను నతను సెల్ ఫోన్ ద్వారా అసభ్యక రంగా మేస్సేజిలను పంపిన విష యంలో గతంలో ఉభయ కుటుం బాల మధ్య వివాదములు జరుగ గా, సదరు విషయంపై వెంకటేశ్వర్లు ప్రవర్తనగురించి వెంకటేశ్వర్లును , అతని కుటుంబ సభ్యులను ప్రశ్నించగా దాన్ని మనస్సు నందు పెట్టుకొని ఏదోవిధంగా మృతుడైన శివన్నారాయణను హత మార్చి మట్టుబెట్టాలనే ఉద్దేశ్యంను కలిగి 07.01.2022 వ తేదీ సాయంత్రము గం.7:00 నుండి గం. 7:30 ని.లు మధ్య మృతుడైన శివన్నారాయణ ఇంటిముందున్న సిమెంట్ రోడ్డు పై గొడవపడి మృతుడు శివన్నారాయణపై ఇనుప మేకులను కలిగిఉన్న వెదురు బొంగులతో ధాడి చేసి తలపై తీవ్రంగా కొట్టి గాయపరచి నందున, స్పృహ కోల్పోయిన అతనిని హాస్పిటల్ కు తీసుకెళ్లగా ది. 11.01.2022 వ తేదీన మధ్యాహ్న సమయము నందు చికిత్స పొందుతూ మృతుడు శివన్నారాయణ మరణించినందుకు గాను అలాగే సంఘటన జరిగిన రోజు రాత్రి మృతుని భార్య మాలే సుభాషిణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్యా యత్నం కేసు మరియు ఇతర చట్టాల క్రింద కేసు సీఆర్ నెంబర్ 05/2022 యు/ఎస్ 307, 324, 354, 506, ఆర్/డబ్ల్యు 34 ఐపిసి సెక్షన్ 12 పొక్సో చట్టం 2012, మరియు సెక్షన్.3(1)(ఆర్)(డబ్ల్యు) ఎస్సీ మరియు ఎస్టీ ( పీవోఏ) ఎమెండమెంట్ యాక్ట్ 2015 క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైనది. కేసు తదుపరి దర్యాప్తు కాలంనందు మృతుడు మాలే శివన్నారాయణ మరణించగా సదరు కేసును హత్యా నేరం, ఇతర ఐపిసి చట్టాలు, అలాగే పొక్సో మరియు షెడ్యూలు కులాలు మరియు తెగల అత్యాచార నిరోధక చట్టంల క్రింద మార్చి కేసును దర్యాప్తు చేశామని తదుపరి సోమవారం నిందితులను అరెస్ట్ చేయడమైనదని అరెస్ట్ కాబడిన నిందితులందరిని జ్యూడిషల్ రిమాండ్ నిమత్తం బాపట్ల ఏజెసిజే కోర్ట్ ఎదుట హాజరు పరుస్తామని డిఎస్పీ శ్రీనివాసరావు తెలియజేసారు. ఈ కేసులో పొన్నూరు రురల్ సీఐ అళహరి శ్రీనివాస్,ఎస్సై డి అశోక్ పెదనందిపాడు, హెడ్ కానిస్టేబుల్ ఐజాక్,కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ నిరంజన్, కానిస్టేబుల్ ప్రసన్న కుమార్, కానిస్టేబుల్ వీరయ్య, కానిస్టేబుల్ శుభాని,ఉమెన్ కానిస్టేబుల్ రోజాని వీరందరూ ఈ కేసులో దర్యాప్తు చేసారని డీఎస్పీ తెలిపారు.

# విజేతలకు బహుమతుల ప్రభావం

**సీనియర్స్ విభాగంలో జ్ఞాన భవ్య, నిర్విఘ్నశ్రీ ఎడ్ల జతకు ప్రథమస్థానం**

**జూనియర్స్ లో తెలంగాణా ఎడ్ల జతకు మొదటి స్థానం**

**మంత్రి కొడాలి నాని సోదరుడు కొడాలి చిన్ని**

**ఎమ్మెల్యే కైలేతో కలిసి విజేతలకు నగదు అందజేత**




గుడివాడ, జనవరి 17: జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు ప్రదర్శన పోటీల్లో భాగంగా నిర్వహించిన సీనియర్స్ విభాగంలో కృష్ణాజిల్లా నున్నకు చెందిన బొంతు జ్ఞాన భవ్య, నిర్విఘ్నశ్రీ ఎడ్ల జత ప్రథమస్థానంలో నిలిచిందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) సోదరుడు కొడాలి నాగేశ్వరరావు (చిన్ని) చెప్పారు. గుడివాడ పట్టణం లింగవరం రోడ్డులోని కే. కన్వెన్షన్ ఎన్టీఆర్ టూ వైఎస్సార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా విజేతలకు రూ.4.50 లక్షల నగదు బహుమతులను పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, వైసీపీ నేత ఉ ప్పాల రాంప్రసాద్ తో కలిసి కొడాలి నాగేశ్వరరావు (చిన్ని) అందజేశారు. అలాగే తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్ కు చెందిన మేకా రామకృష్ణ ఎడ్ల జత రెండవ స్థానంలో, అనంతపురం జిల్లా కూనవుప్పలపాడుకు చెందిన కులశేఖరరెడ్డి, ఎస్. కొత్తూరుకు చెందిన బీఎస్ఎస్ రెడ్డి ఎడ్ల జత మూడవ స్థానంలో, వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాలేనికి చెందిన గుంటుపల్లి మహేష్ రెడ్డి ఎడ్ల జత నాల్గవ స్థానంలో, కర్నూలు జిల్లా జిల్లేళ్ళకు చెందిన గొటికే రవితేజశ్వరరెడ్డి, దుర్గికి చెందిన పగడాల వీరమ్మ ఎడ్ల జత ఐదవ స్థానంలో, కృష్ణాజిల్లా పెనమలూరు మండలం పెద పులిపాకకు చెందిన గరికిపాటి ఝాన్సీ, లాస్య ఎడ్ల జత ఆరవ స్థానంలో, నవులూరుకు చెందిన బత్తుల మౌనిష్ యాదవ్, సితారా యాదవ్ జత ఏడవ స్థానంలో, ప్రకాశం జిల్లా రాచర్ల మండలం సత్యవోలుకు చెందిన బత్తుల బాలరాజు, నవులూరుకు చెందిన బత్తుల శ్రీనివాసరావు ఎడ్ల జత ఎనిమిదవ స్థానంలో నిలిచాయి. విజేతలకు వరుసగా రూ.లక్ష, రూ. 80 వేలు, రూ.70 వేలు, రూ. 60 వేలు, రూ.50 వేలు, రూ. 40 వేలు, రూ.30 వేలు, రూ. 20 వేల నగదు బహుమతులను అందజేయడం జరిగింది. అలాగే జూనియర్స్ విభాగంలో తెలంగాణా రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా రామకృష్ణాపురానికి చెందిన పోతిరెడ్డి శ్యామసుందరరెడ్డి ఎడ్ల జత మొదటి స్థానంలో, గుంటూరు జిల్లా లింగాయపాలేనికి చెందిన యల్లం సాంబశివరావు ఎడ్ల జత రెండవ స్థానంలో, కృష్ణాజిల్లా ఘంటసాలకు చెందిన మేకా కృష్ణమోహన్, వేమూరి మౌర్యచంద్ర ఎడ్ల జత మూడవ స్థానంలో, ప్రకాశం జిల్లా మార్టూరుకు చెందిన పోపూరి శ్రీనివాసరావు ఎడ్ల జత నాల్గవ స్థానంలో, గుంటూరు జిల్లా వరహాపురానికి చెందిన మొవ్వా శ్రీనివాసరావు ఎడ్ల జత ఐదవ స్థానంలో, కర్నూలు జిల్లా పెసరవాయికి చెందిన సయ్యద్ కలాం భాష ఎడ్ల జత ఆరవ స్థానంలో, ప్రకాశం జిల్లా దర్శికి చెందిన గానుగపంట రాజశేఖరరెడ్డి ఎడ్ల జత ఏడవ స్థానంలో, కే. రాజుపాలేనికి చెందిన యేలూరి కావ్యాచౌదరి, గణేష్ చౌదరి ఎడ్ల జత ఎనిమిదవ స్థానంలో, రామలక్ష్మీపురానికి చెందిన కొప్పుల హేమలతా శ్రీనివాసరెడ్డి, కేసరపల్లికి చెందిన మల్లంపాటి జయకృష్ణ చౌదరి ఎడ్ల జత తొమ్మిదవ స్థానంలో నిలిచాయి. విజేతలకు వరుసగా రూ.70 వేలు, రూ.50 వేలు, రూ.40 వేలు, రూ.35 వేలు, రూ.30 వేలు, రూ.25 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేల నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉ పాధ్యక్షుడు పాలేటి చంటి, గుడివాడ ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సంఘం చైర్మన్ ఎంవీ నారాయణరెడ్డి, ఎంపీపీలు పెయ్యల ఆదాం, గద్దె పుష్పరాణి, జడ్పీటీసీ సభ్యుడు గోళ్ళ రామకృష్ణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్విక్టర్, నాయకులు వల్లూరుపల్లి సుధాకర్, కసుకుర్తి బాబ్జి, కొల్లి విజయ్, పాలడుగు రాంప్రసాద్, గాదిరెడ్డి రామలింగారెడ్డి, మేకల సత్యనారాయణ, కొంకితల ఆంజనేయప్రసాద్, గిరిబాబాయ్, మూడెడ్ల ఉమా, దారం ఏడుకొండలు, చింతల భాస్కరరావు, వెంపటి సైమన్, దారం నరసింహా, కొలుసు నరేంద్ర, రేమల్లి పసి, ఆర్వీఎల్ నరసింహారావు, షేక్ సయ్యద్, యార్లగడ్డ సత్యభూషణ్, చుండి బాబి, పెద్ద కిషోర్, పొట్లూరి మురళీధర్, తోట రాజేష్, లోయ రాజేష్, ఎస్కే బాజీ, అలీబేగ్, చింతాడ నాగూర్, చిన్ని దుర్గాప్రసాద్, మాదాసు వెంకటలక్ష్మి, గంటా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు జాతి పశుసంపదను వృద్ధి చేసేందుకు పశు పోషకులందరూ కృషి చేయాలి



గుడివాడ, జనవరి 17: ఒంగోలు జాతి పశుసంపదను వృద్ధి చేసేందుకు పశుపోషకులందరూ కృషి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) సోదరుడు కొడాలి నాగేశ్వరరావు (చిన్ని) పిలుపునిచ్చారు. కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం లింగవరం రోడ్డులోని కే. కన్వెన్షన్ లో ఎన్టీఆర్ టూ వైఎస్సార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీల్లో భాగంగా సీనియర్స్ విభాగంలో పోటీలను ఆయన పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రారంభించారు. పోటీల్లో పాల్గొనే పశు పోషకులకు మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కొడాలి నాగేశ్వరరావు (చిన్ని) మాట్లాడుతూ ఒంగోలు జాతి పశువుల కనుమరుగయ్యే పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని, వీటి ఉనికిని కాపాడలేని నిస్సహాయ స్థితిలో రైతులు ఉన్నారన్నారు. ఒంగోలు జాతి పశుసంపద, రైతుల దుస్థితిని సీఎం జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళేందుకు కృషి చేయడం జరుగుతుందని కొడాలి నాగేశ్వరరావు (చిన్ని) చెప్పారు. కాగా సబ్ జూనియర్స్ విభాగంలో గుంటూరు జిల్లా వేటపాలేనికి చెందిన అత్తోటి శిరీషా చౌదరి, శివకృష్ణ చౌదరి ఎడ్ల జత మొదటి స్థానంలో, గుంటూరు జిల్లా కుంచనపల్లికి చెందిన పులగం అప్పిగ్నారెడ్డి, తెలంగాణా రాష్ట్రంలో నాదరుల్కు చెందిన యెలుచల ప్రసన్నారెడ్డి ఎడ్ల జత రెండవ స్థానంలో, ప్రకాశం జిల్లా ఉ మామహేశ్వరపురం అగ్రహారానికి చెందిన పాలగిరి సుధాకరరెడ్డి ఎడ్ల జత మూడవ స్థానంలో, కృష్ణాజిల్లా గుణదలకు చెందిన మండవ వెంకటరత్నం, చేతన్ ఎడ్ల జత నాల్గవ స్థానంలో, ప్రకాశం జిల్లాకు చెందిన బెజవాడ అనూష ఎడ్ల జత ఐదవ స్థానంలో, ఫిరంగిపురానికి చెందిన గుత్తి ఆంజనేయులు, దుర్గికి చెందిన పగడాల వీరమ్మ ఎడ్ల జత ఆరవ స్థానంలో, గుంటూరుకు చెందిన సిరిగిరి విజయలక్ష్మి ఎడ్ల జత ఏడవ స్థానంలో, సీతారాంపురానికి చెందిన దాసరి నా రా య ణ రా వు , లింగాయపాలేనికి చెందిన యల్లం సాంబశివరావు ఎడ్ల జత ఎనిమిదవ స్థానంలో, గణపవరానికి చెందిన గణేష్ రత్తయ్యచౌదరి, చౌపాడుకు చెందిన మానుకొండ రామిరెడ్డి ఎడ్ల జత తొమ్మిదవ స్థానంలో నిలిచాయి. విజేతలకు వరుసగా రూ. 60 వేలు, రూ.50 వేలు, రూ.40 వేలు, రూ.35 వేలు, రూ.30 వేలు, రూ.25 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ. 10 వేల నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉ పాధ్యక్షుడు పాలేటి చంటి, గుడివాడ ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సంఘం చైర్మన్ ఎంవీ నారాయణరెడ్డి, ఎంపీపీలు పెయ్యల ఆదాం, గద్దె పుష్పరాణి, జడ్పీటీసీ సభ్యుడు గోళ్ళ రామకృష్ణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్విక్టర్, నాయకులు ఉప్పాల రాంప్రసాద్, వల్లూరుపల్లి సుధాకర్, కసుకుర్తి బాబ్జి, కొల్లి విజయ్, పాలడుగు రాంప్రసాద్, గాదిరెడ్డి రామలింగారెడ్డి, మేకల సత్యనారాయణ, కొంకితల ఆంజనేయప్రసాద్, గిరిబాబాయ్, మూడెడ్ల ఉమా, దారం ఏడుకొండలు, చింతల భాస్కరరావు, వెంపటి సైమన్, దారం నరసింహా, కొలుసు నరేంద్ర, రేమల్లి పసి, ఆర్వీఎల్ నరసింహారావు, షేక్ సయ్యద్, యార్లగడ్డ సత్యభూషణ్, చుండి బాబి, పెద్ది కిషోర్, పొట్లూరి మురళీధర్, తోట రాజేష్, లోయ రాజేష్, ఎస్కే బాజీ, అలీబేగ్, చింతాడ నాగూర్, చిన్ని దుర్గాప్రసాద్, మాదాసు వెంకటలక్ష్మి, గంటా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# సమాధుల దగ్గర టిడిపి కార్యాలయాలు కట్టుకోండి

నరసరావుపేట. ప్రజాపాలన : మహానేత వై స్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కి భూమి పూజా కార్యక్రమాల లో పల్నాడు ప్రజలు ప్రేమాభిమానాల వర్షం కురింపించారు. పల్నాటి ముఖద్వారాన వైసీపీ అభిమానుల కోలాహలం తిరుణాళ్లను తలపించింది. జొన్నలగడ్డ, రంగారెడ్డి పాలెం వెళ్లే దారిలో ఉన్న దివంగత నేత, ప్రియతమ నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహ అవహరణతో ఆగ్రహానికిలోనైన నరసరావుపేట వైసీపీ శ్రేణులు ఎక్కడా కూడా సమన్వయం కోల్పోకుండా విగ్రహం అపహరణకు గురైన ప్రదేశంలోనే నిలువెత్తు వైఎస్ఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని శాసనసభ్యులు గోపి రెడ్డి శ్రీనివాసరెడ్డి నిర్ణయించుకోవడం.. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాటే తమ మాట అంటు ఇవాళ తలపెట్టిన విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ మహోత్సవానికి ప్రజలు పోటెత్తారు. నరసరావుపేట పట్టణంలోని 60 అడుగుల రోడ్డులో గల పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ.. మల్లమ్మ సెంటర్, గుంటూరు రోడ్డు మీదగా జొన్నలగడ్డ చేరుకునే సరికి వేల మంది పార్టీ శ్రేణులతో తిరుణాళ్ల వాతవరణాన్ని తలపించింది. లిభూమిపూజ మహోత్సవానికి ముఖ్య అతిథిలుగా ఎంపీ లావు కృష్ణదేవరాయలు , వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు , గురుజాల శాసనసభ్యులు కాసు మహేశ్ రెడ్డి , వేమూరు శాసనసభ్యులు మేరుగు నాగార్జున , జీడిసీసీ బ్యాంక్ ఛైర్మన్ లాల్ పురం రాము హాజరయ్యారు. విచ్చేసిన అతిరథమహారథుల చేతుల మీదగా దివంగత నేత ప్రియతమనాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ మహోత్సవం ఘనంగా జరిగింది. వేల గొంతుకలు జోహార్ రాజన్న, జై జగనన్న అంటూ నినాదాలు పలుకుతుంటే పల్నాడు ముఖధ్వారం జొన్నలగడ్డ ప్రాంతం పులకరించిపోయింది.

స్మశానాల వద్ద టీడీపీ పార్టీ కార్యాలయాలు తెరుచుకోండి మహేశ్ రెడ్డి .

అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి శాసనసభ్యులు మహేశ్ రెడ్డి మాట్లాడుతూ... వైఎస్ఆర్ గారి విగ్రహం మీద ఈగ వాలినా వైసీపీ నేతలు చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పల్నాడులో చిచ్చు పెట్టాలని ప్రయత్నిస్తే ప్రతిఘటనలు కూడా అంతే తీవ్రంగా ఉంటాయని తేల్చి చెప్పారు. ఎక్కడ వివాదాలకు ఆస్కారం ఉన్నా అక్కడ టీడీపీ నేతలు వాలిపోతున్నారని విమర్శించారు. ఎవరైనా మరణిస్తే దానికి పార్టీ రంగు అంటగట్టి శవరాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. సొంత మేనమామ, సొంత బావ చనిపోతే పాడే మోనయని మాయలోడు పల్నాడుకు వచ్చి పాడే మోసి సింపతి పొందాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ నాయకులు స్మశానాల దగ్గర పార్టీ తెరుచుకుంటే మేలని సూచించారు. వైసీపీకి మెజార్టీలో ఉన్న గ్రామంలో సామరస్యంగా ఉన్న జొన్నలగడ్డలో ఎన్టీఆర్, వైఎస్ఆర్ విగ్రహాలు పక్కపక్క ఉంటే చూడటానికి ఇంత బాగుంటే.. ఇలా ఉండటం ఇష్టంలేని టీడీపీ నేతలు విగ్రహాల ధ్వంసం, అపహరణకు పూనుకుని గ్రామంలో గొడవలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.లి

రాష్ట్రానికి పట్టిన చీడ పురుగు చంద్రబాబు: బ్రహ్మనాయుడు

జొన్నలగడ్డలో వైఎస్ఆర్ విగ్రహ అపహరణ చాలా బాధాకరమని వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. రైతుల

## టీడీపీ నీచ రాజకీయాలను ఎండగట్టిన శాసనసభ్యులు గోపిరెడ్డి, ఎంపీ లావు

సత్వతోముఖాభివృద్ధికి నిరంతరం పాటుపడిన వ్యక్తి విగ్రహాన్ని ఆయనపై ప్రేమతో ఎన్నో ఏళ్ల క్రితం గ్రామ వాసులు సొసైటీ ఎదురుగా నిర్మించుకుంటే.. ఇవాళ స్వార్థ రాజకీయాల కోసం ఆ విగ్రహాన్ని అవహరించిన దుర్మార్గులు టీడీపీ వాళ్లని మండిపడ్డారు. మాచర్ల, వినుకొండ, నరసరావుపేటల్లో వివాదాలు రెచ్చగొట్టాలని టీడీపీ చూస్తోందని విమర్శించారు. ఘటన జరిగితే దానిపై పోలీసులను విచారణకుడా జరగకుండా టీడీపీ నేతలు, పచ్చ మీడియా అడ్డుపడుతుందని మండిపడ్డారు. మీరప పంటకు తెగులు పట్టి పంట నాశనమైనట్లు రాష్ట్రానికి టీడీపీ చీడ పురుగులా పట్టిందని అభివర్ణించారు. పోలీసులు త్వరలోనే విగ్రహాన్ని అవహరించిన వారిని పట్టుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.లి

ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో చిచ్చు పెడుతున్న టీడీపీ: మేరుగు నాగార్జున.

వైసీపీ ప్రభుత్వంలో పల్నాడు ప్రశాంతంగా ఉండటం చూసి తట్టుకోలేని ఆరాచక శక్తులు ఇవాళ ఏదో రకంగా అలజడులు సృష్టించి లబ్ధిపొందేందుకు ప్రయత్నిస్తున్నాయని వేమూరు ఎమ్మెల్యే మేరుగు నాగార్జున అన్నారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా, కుటిల రాజకీయాలు పన్నినా, బీఆర్ అంబేద్కర్ గారి విలువలు, రాజశేఖర రెడ్డి సిద్ధాంతాలు వైసీపీని మరో 30 ఏళ్లు అధికారంలో ఉంచుతాయని అన్నారు. రోజురోజుకు దిగజారిపోతున్న టీడీపీ చివరకు తమ మనుగడ కోసం విగ్రహాలను కూడా వదలడం లేదు అని మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టీడీపీ నేతలు కావాలని విగ్రహాలను ధ్వంసం చేసి మత, కుల విద్వేషాలు రెచ్చగొడుతూ ఎందరో మనోభావాలను దెబ్బతీశారని.. దానికి ప్రతిఫలం రానున్న ఎన్నికల్లో అనుభవిస్తారని అన్నారు.లి

రెచ్చిపోయి మాట్లడటం నిమిషం పట్టదని నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో రోజు రోజుకు ఏదో ఒక విషయంపై టీడీపీ గొడవలు చేస్తూ పల్నాడులో ప్రశాంతత కరువైందని రాష్ట్రానికి చూపాలని ప్రయత్నిస్తుందని అన్నారు. వైసీపీ రెచ్చగొడితే రెచ్చిపోయే పార్టీ కాదని.. రాజశేఖర రెడ్డి చూపిన దారి శాంతి మార్గమని అన్నారు. టీడీపీ నేతల్లా దిగజారి భూతులు మాట్లాడితే తనకు లైకులు బాగా వస్తాయని కాని అలాంటి నీచ సంస్కృతికి దూరంగా ఉండాలనే జగన్ గారు చెప్తుంటారని అన్నారు. ఇవాళ గీత దాటి మనం మాట్లాడితే దాని భూతద్దంలో పెట్టి చూపించే మీడియా ఉందని కాబట్టి ఎవరు ఎంత రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దని సూచించారు.

శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... వైఎస్ఆర్ విగ్రహావిష్కరణకు విచ్చేసిన వేలాది మంది వైఎస్ఆర్ అభిమానులకు కృతజతలు తెలిపారు. ఇవాళ టీడీపీ నాయకులకు నీతీ న్యాయం ఉందా అని ప్రశ్నించారు. మాదేవుడు వైఎస్ విగ్రహాన్ని అవహరించిన దొంగలను కాపాడే దుర్మార్గమైన పార్టీ టీడీపీ అని అన్నారు. నరసరావుపేట సీటు కోసం అరవింద బాబు ఇన్ని నాటకాలు ఆడటం మంచిది కాదన్నారు. నియోజకవర్గంలో వైఎస్ విగ్రహం మీద చేయివేస్తే చేతులు తీస్తేస్తాం అని హెచ్చరించారు. ఇవాళ నల్లపాటి రాము లాంటి వ్యక్తులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నాడు కోడెల శివప్రసాద్ నల్లపాటి మీద దాడి చేయిస్తే.. హనీఫ్ , తాము కలిసి నల్లపాటి రాముని కాపాడిన విషయాన్ని గుర్తుచేశారు. రాజకీయం చేసుకోవాలంటే చేసుకో కాని.. ఇలా విగ్రహాల జోలికి వెళ్లి నీచరాజకీయాలు చేస్తే సహించేది లేదన్నారు. ఇప్పటి వరకు ప్రశాంతంగా ఉంటూ వచ్చామని.. ఇకపై ఎక్కడా కూడా తగ్గేది లేదన్నారు. దమ్ముంటే రావాలని ఢీ అంటే ఢీ అనే విధంగా రాజకీయాలు ఉండాలన్నారు. వైసీపీ నాయకులను, అభిమానులను వివాదాల్లోకి లాగాలని చూస్తే పల్నాడి ముఖద్వారాన రాజకీయం మరోలా ఉంటదని అన్నారు. రెండ్రోజులు హస్పిటల్ లో బెడ్ మీద పడుకోని నాటాకాలాడిన అరవింద బాబు ఇవాళ ఉదయం 6 గంటలకల్లా వచ్చి ప్రాక్టీస్ కూడా చేసుకున్న విషయాన్ని ప్రజలకు తెలియజేశారు. మరో 15 రోజుల్లో వైఎస్ విగ్రహావిష్కరణ ఉండబోతుందని.. ఆ కార్యక్రమాన్ని ఇంకా పెద్ద స్థాయిలో నిర్వహిస్తామని చెప్పారు. దోషులను వదిలిపెట్టమని కచ్చితంగా కఠినంగా బుద్ధి చెప్తామని తేల్చి చెప్పారు.

కార్యక్రమంలో నరసరావుపేట జెడ్పీటీసీ చిట్టిబాబు , ఎంపీపీ మూరబోయిన శ్రీను , మార్కెట్ యార్డ్ ఛైర్మన్ హనీఫ్ , రొంపిచర్ల జెడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి , ఎంపీపీ అల్వాల వెంకట్రావ్ , షేక్ కార్పొరేషన్ ఛైర్మన్ ఖాజా వలి మాస్టర్ , ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ స్వామి మాస్టర్ , క్లీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ చింతా కిరణ్ , స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ డైరెక్టర్ సుజాతా పాల్ , జొన్నల గడ్డ సర్పంచ్ , జొన్నలగడ్డ ఎంపీటీసీ, వలు గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## నరసరావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ పదవి మాదిగలకు కేటాయించాలి

### ఎమ్మార్పీఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మీరయ్య మాదిగ



నరసరావుపేట.ప్రజాపాలన : రానున్న మున్సిపల్ ఎన్నికలలో నరసరావుపేట మున్సిపల్ చైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ ఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఆర్డీవో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మీరయ్య మాదిగ మాట్లాడుతూ నరసరావుపేట మున్సిపాలిటీ ఆయన దగ్గర నుండి వంద సంవత్సరాలు దాటిన మున్సిపల్ చైర్మన్ పదవి ఒక్కసారి కూడా మాదిగలకు కేటాయించాలని అన్నారు . రిజర్వేషన్ ప్రకారం ఇచ్చే విధంగా మున్సిపల్ చైర్మన్ పదవి కూడా ఎస్సీలకు రిజర్వేషన్ చేయాలని కోరారు. అధికారులు ఇప్పటికైనా మాదిగలకు మున్సిపల్ చైర్మన్ పదవి పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ఆర్ డి ఓ కి ఈ విషయం తెలియజేశామని మీరయ్య మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో రావూరి పేతురు, రావూరి మరియదాసు, నాగేంద్రబాబు, బుజ్జి బాబు , రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు హై వెండ్ విద్యార్థి ఎంపిక



బాపట్ల ప్రజాపాలన :మండలం లోని హై వెండ్ పాఠశాల లోని విద్యార్థికి రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపిక అయ్యాడు అని ప్రధానోపాధ్యాయులు దేవరంపాటి ఏసేబు అన్నారు .ఎంపికైన విద్యార్థికి పాఠశాల లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్బంగా ఏసేబు మాట్లాడుతూ గుంటూరు జిల్లా హాకీ అసోసియేషన్ వారు బి.అర్ స్టేడియం లో నిర్వహించిన హాకీ జిల్లా స్థాయి పోటీలలో 9వతరగతి చదువుతున్న ఎస్. ధర్మేంద్ర పోతు రాజు రెడ్డి ఎంపిక అయ్యాడు అని తెలిపారు. ఈ నెల 22 నుండి 24 వరకు వైజాగ్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటాడు అని,వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్ గోపి చంద్ తెలిపారు. అభినందించిన వారిలో పాఠశాల చైర్మన్ పెదమల్లు ఉదయ చంద్రరావు,మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డు సాయి మహేంద్ర బాబు, ఉపాధ్యాయులు షేక్ అన్సార్ బాషా, నాగేశ్వరరావు, రఫీ, ప్రియాంక, ధనకుమారి, అనిత, సుప్రియ, లత,షంషద్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో పేదలకు అన్నవితరణ



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : పేదలకు పరోపకారం చేసే అన్నదాతల సేవలు చిరస్మరణీయమని శ్రీగోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీబాబు కొనియాడారు. ఈ మేరకు సోమవారం వాంబే కాలనీ మాతృదేవో సంస్థ వృద్ధులకు కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పేదలకు అన్నవితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వెంటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో, దాతల సహకారంతో గత కొన్ని నెలలుగా 100మందికి పైగా పేదలకు, బాలలకు, వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దాతలు ఉప్పల శ్రీనివాస్ జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు ఒగ్గు నాగ మల్లేశ్వరరావు సహకారంతో అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించామని, పేదలకు పరోపకారం చేసే దాతలు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిలాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బారావు, సారంపాటి దుర్గాప్రసాద్, గోపు శేషు,దత్తిజ్యోతి, పబ్బతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ జుబేదా కుటుంబాన్ని పరామర్శించిన మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట:( ప్రజా పాలన)కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,స్వర్గీయ సోమేపల్లి.సాంబయ్య ముఖ్య అనుచరుల అయిన సయ్యద్ పెద సాలుబుడే సతీమణి సయ్యద్ జుబేదా (హిదాయితుల్లా మాతృమూర్తి ) సోమవారం ఉదయం స్వర్గస్తులైనారు.వీరి యొక్క బౌతికకాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వైస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ వారితో పాటు బైరా కృష్ణ, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారూ.

హిదాయి తుల్లా కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నాయకులు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్వర్గీయ సోమేపల్లి సాంబయ్య ముఖ్య అనుచరుడైన సయ్యద్ పెద్ద సాలు బుడే వారి సతీమణి సయ్యద్ జుబేధ ( హిదాయి తుల్లా మాతృమూర్తి ) సోమవారం ఉదయం స్వర్గీయులు అయినారు. వీరి భౌతికకాయానికి నివాళులర్పించిన విడదల గోపి మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షులు తలహా ఖాన్ ,తోపాటు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కల్వారి ప్రేమ టెంపుల్ చర్చి ప్రతిష్ట మహొత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



నందిగామజనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి:జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలం మా గల్లు గ్రామంలో కలపాల జాన్ ప్రమీల సహాకరంతో క ల్వరి ప్రేమ టెంపుల్ నూతన మందిర ప్రతిష్ట కార్య క్ర మంలో పాల్గొన్న ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జ గ్గయ్యపేట శాసనసభ సభ్యులు శ్రీ.సామినేని ఉదయ భాను పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద పండుగ క్రిస్టమస్ పండుగనే అని మరియు కల్వరి అనేది కూడా తెలు గు రాష్ట్రాల్లో పెద్ద టెంపుల్ అని మాగల్లు గ్రామంలో అలాంటి కల్వరి టెంపుల్ నిర్మచటం గొప్ప విషయం అని తెలియజేసారు.అలాగేఏసుక్రీస్తు దీవెనలు ము ఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి రాష్ట్ర ప్రజలకు ఎ ల్లప్పుడూ ఉండాలి అని కోరుకుంటున్నను అని తెలి యజేసారు.ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, బ్యాంక్ చెర్మెన్ తన్నీరు నాగేశ్వ రరావు, ప్రారంభికులు జకబ్,కన్వీనర్ విలియం జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓ. టి.ఎస్ విధానం పేదలకు లబ్ది : ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి



కావలి, జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి :ఓ టి ఎస్ ద్వారా పేదలందరికీ లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలియజేశారు. సోమవారం అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని నార్త్ మోపూరు గ్రామంలో సచివాలయాన్ని కలెక్టర్ చక్రధర్ బాబు పరిశీలించగా పలు సమస్యలను ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సీనా నాయక్, నగర పంచాయతీ ఇన్చార్జి కమిషనర్ శివారెడ్డి, తాసిల్దార్ రామకృష్ణ, ఆర్ఐ సుధీరు పాల్గొన్నారు.

## రాజకీయ ఉద్దండులు జివిఆర్



భీమవరం, జనవరి 17 (ప్రజాపాలన ప్రతినిధి) : రాజకీయ ఉద్దండులుగా భీమవరం మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంధి వెంకటేశ్వరరావు (జి.వి.ఆర్) పేరు రాజకీయాలలో చిరస్థాయిగా నిలిచిపోతుందని గోపాలపురం శాసనసభ్యులు తలారి వెంకట్రావు, చింతలపూడి శాసనసభ్యులు ఎలిజా, మాజీమంత్రి వట్టి వసంతకుమార్ అన్నారు. శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తండ్రి వెంకటేశ్వరావు ఇటీవల మరణించిన కారణంగా సోమవారం భీమవరం వచ్చిన వారు గ్రంధి శ్రీనివాస్ నివాసంలో జీవిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు గ్రంధి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి వట్టి వసంతకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో జివిఆర్ తిరుగులేని నేతగా రాజకీయాలు చేశారని అన్నారు. ఏ విషయం అయినా ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తిత్వం వ్యక్తిత్వం గల జి.వి.ఆర్ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన కొనియాడారు.

### పిఆర్సీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.. ఎఫ్.ఏ.పి.టి.ఓ



కావలి జనవరి 17 ప్రజాపాలన ప్రతినిధి :వైకాపా ప్రభుత్వం ఉపాధ్యాయ పెన్షనర్లు ,గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ,కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పట్ల పీఆర్సీ పై రాష్ట్ర ప్రభుత్వం కు స్పష్టత లేదని ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ (ఎఫ్.ఏ.పి.టి.ఓ) సంఘాలు తెలిపాయి. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 20 వతేదీన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమైక్య ( ఎఫ్ ఏ పి టి ఓ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తున్నట్లు జిల్లా ప్యాప్టోజాయింట్ సెక్రటరీ కంచర్ల మధుసూదన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగస్తులకు ఐదు సంవత్సరాలకు ఒకసారి ఇచ్చే పిఆర్సి పైనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగస్తులకు న్యాయం చేయలేకపోయారని , ప్రభుత్వంలో ఎప్పటి నుంచో సాధించుకున్న ఉద్యోగుల హక్కులు కూడా కాలరాసే పరిస్థితి ఉందన్నారు. కావున ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తరఫున వారి హక్కులు కాపాడేందుకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య( ఎఫ్ ఏ పి టి ఓ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఈనెల 20వ తేదీన అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముట్టడి మరియు 28వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు.అలానే ప్రభుత్వం పిఆర్సీ పై స్పష్టమైన వైఖరి తెలియజేసి ఆమోదోగ్యమైన పి ఆర్సీ ప్రకటించేవరకు వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు. కావున కావలి ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కలెక్టరేట్ ముట్టడి ,చలో విజయవాడ కార్యక్రమాలకు హాజరై ఉద్యమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## అభినందన లేఖను పంపించిన సుప్రీంకోర్టు సిజె



చందోలు పిట్టలవానిపాలెం – (ప్రజాపాలన) : ఇటీవల గత నెల 24వ తేదీన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ తమ కుటుంబ సభ్యులతో పాటు ఆంధ్రప్రదేశ్ లో చందోలు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ బగళాముఖి అమ్మవారిని దర్శించుకున్నారు.వీరితోపాటు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సహచర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తులతో పాటు దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీవాణి మోహన్, హరిజవహర్లాల్, కమిషనర్ ఎండోమెంట్ గుంటూరు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్, గుంటూరు జిల్లా రూరల్ ఎస్పీ విశాల్ గున్నీ, డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి జాయింట్ కలెక్టర్ , సుప్రీంకోర్టు రిజిస్ట్రార్లు, హైకోర్టు రిజిస్ట్రార్లు ఇతర అన్ని శాఖల అధికారులు, ఉన్నత అధికారులు వారిని ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం, వేదఆశీర్వచనం, ఆలయ పికతోవారిని సత్కరించడం ద్వారా వారు ఎంతో సంతోషపడి తమ సంతోషాన్ని ఆనందాన్ని లేఖ ద్వారా వ్యక్తపరుస్తూ శ్రీ భగళాముఖి ఆలయ కార్యనిర్వహణాధికారిని, అర్చక బృందం, దేవాలయ సిబ్బంది పాలకవర్గం వారిని అభినందిస్తూ లేఖను హెడ్ మీద వ్రాసి రిజిస్టర్ పోష్టు ద్వారా పంపించారు.భారతదేశ అత్యున్నత స్థాయిలో ఉన్నటువంటి మహా వ్యక్తి ఈ ఆలయాన్ని సందర్శించడం ఇవన్నీ గుర్తు పెట్టుకొని తమ అనుభూతులు లెటర్ ద్వారా ఇక్కడ ఆలయ సిబ్బందిని అభినందించడం చాలా సంతోషం గా ఉందని ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహ మూర్తి, దేవస్థానం పూజారులు, వేద పండితులు, ఆలయ పరిపాలన సిబ్బంది వారికి కృతజ్ఞతా పూర్వక నమస్కారములు తెలియజేశారు.

## భవిత కేంద్రాంలో ఫిజియోథెరపీ

పొన్నూరు జనవరి17 (ప్రజా పాలన ప్రతినిధి) :స్థానిక భవిత కేంద్రంలో సోమవారం ప్రత్యేక ఫిజియోథెరపీ క్యాంపు జరిగింది.ఈ క్యాంపు లో డాక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని దివ్యాంగులు లైన చిన్నారులకు ఫిజియోథెరపీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగు లైన చిన్నారులకు ఉచిత ఫిజియోథెరపీ తో పాటు చెవిటి, మూగ, బుద్ధిమాంద్యం కలిగిన చిన్నారులకు ఉచితంగా వైద్య పరీక్షలతో పాటు ఆపరేషన్లు, విద్య నేర్పిస్తుందని మండల పరిధిలోని తల్లిదండ్రులు భవిత కేంద్రం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. దూరప్రాంత చిన్నారులకు ప్రభుత్వం అలవెన్సులు కూడా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు విజయ కుమారి , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్ల పక్కన వ్యర్థాలు వేస్తే కఠిన శిక్ష తప్పదు

పొన్నూరు జనవరి17 (ప్రజాపాలన ప్రతినిధి) : కమిషనర్ రాధ. పొన్నూరు పురపాలక సంఘ పరిధిలో పొన్నూరు – ఇంటూరు ప్రధాన రహదారికి ఇరువైపులా వడవేసిన వ్యర్థాలను సోమవారం కమిషనర్ డాక్టర్ ఎన్. రాధా పరిశీలించారు. వాహనదారులకు కు తీవ్ర సమస్యగా మారిన వ్యర్థాలను యుద్ధప్రాతిపదికపై మున్సిపల్ సిబ్బందితో తొలగింపు పనులు చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో జి బి సి రోడ్ ఇరువైపుల వ్యర్థాలను తొలగించాలన్నారు. ఇప్పుడు ఇంటూరు రోడ్ లో వ్యర్థాలు తొలగించి ప్రకృతి రమణీయమైన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ప్రధానంగా వ్యాపారులు రాత్రి వేళల్లో ఘన, ద్రవ వ్యర్థాలను వేస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని ఆమె హెచ్చరించారు ఇన్స్పెక్టర్ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్నేహితుడి కుటుంబానికి అండ..
# పిల్లల చదువుకు భరోసా 2 లక్షల రూపాయలు అందజేత

పెనుగంచిప్రోలుజనవరి 17 ప్రజా పాలన ప్రతినిధి: జ గ్గయ్యపేట ఎస్జీఎస్ కళాశాలలో 1992లోబిఏ చది వారు. అప్పటి నుంచి ఎంతో అన్యోన్యంగా ఉంటూ ఆ స్నేహాన్ని కొనసాగిస్తూ వచ్చారు.అప్పటి బ్యాచ్ ఎంతో పెద్ద మనసుతో తమతోపాటు చదువుకున్న పెనుగం చిప్రోలు గ్రామానికి చెందిన గొడితాల సాంబశివరావు అలియాస్ శివ కుటుంబానికి అండగా నిలిచారునిరు పేద కుటుంబానికి చెందిన శివ భార్య నాలుగేళ్ల క్రితం అనారోగ్యం తో మృతి చెందింది .ఆ తర్వాత ఏడాదికే శివకు కంటి చూపు పూర్తిగా పోయింది. ఈ నిరుపేద దంపతుల కు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. భార్య మృతి అనంతరం తనకు కూడా కంటి చూపు పోవ డంతో పుట్టెడు దుఃఖంతో, కష్టాలతో ఉన్న శివ కు టుంబానికి తన తోటి స్నేహితులు చేయి అందిస్తూ వచ్చారు.పెద్ద కుమారుడు మణికంఠ ఇంజనీరింగ్ రెం డవ సంవత్సరం, రెండో కుమారుడు వెంకటేశ్వరరావు పాలిటెక్నిక్ల్ చదువుతున్నాడు ఇప్పటి వరకూ పిల్ల ల చదువుకు, కుటుంబ జీవనానికి అవసరమైన మొత్తాన్ని కొంత వరకూ స్నేహితులే అందజేశారు. ఈ ప రిస్థితుల్లో శివ ఈనెల 9వ తేదీన మృతి చెందడంతో ఆ కుటుంబం లో మరింత కల్లోలం నెలకొంది. తల్లి దండ్రులు కోల్పోయిన పిల్లలు అనాథలుగా మిగిలారు తాతయ్య, నాయనమ్మ ఉన్నప్పటికీ వృద్ధాప్యంలో ఏ పేరు ఏ పనీ చేయ లేని పరిస్థితుల్లో వారు తమ జీ వనానికి ఏ ఇబ్బంది పడుతున్నారు. కుటుంబానికి ఎ టువంటి ఆస్తిపాస్తులు లేకపోగా చిన్న రేకుల షెడ్లో నివాసముంటున్నారు. స్నేహితుడి కుటుంబానికి వ చ్చిన కష్టాన్ని చూసి ఆ నాటి 1992–95 బి. ఏ బ్యాచ్ పూర్వ విద్యార్థుల అంతా చలించిపోయారు. ఏదో వి ధంగా పిల్లల చదువుకు , వృద్ధాప్యంలో ఉ న్న తల్లి దండ్రులకు తమవంతు



చేయూత అందించ దానికి చేయి చేయి కలిపారు. అనుకున్నదే తడవుగా రెండు లక్షల రూపాయలు నిధిని తల కొద్దిగా వేసుకొని ఈ మొత్తాన్ని సోమవారం జరిగిన పెనుగంచిప్రోలు గ్రా మంలో జరిగిన శివ పెద్దకర్మ రోజున ఆయన తల్లి మ హాలక్ష్మమ్మ, పిల్లలుకు అంద జేశారు. పిల్లలు చదువు కు, కుటుంబానికి తమ వంతుగా అండగా ఉంటామ ని హామీ ఇచ్చారు. స్నేహితుల దాతృత్వాన్ని చూసిన శివ బంధువులు, గ్రామ స్తులు ప్రత్యేకంగా వారిని కృ తజ్ఞత లు తెలిపారు.

## పాఠశాలల ప్రారంభంపై పునరాలోచించాలి



నరసాపురం, జనవరి 17 (ప్రజాపాలన ప్రతినిధి) : కరోనా మహమ్మారి మరోసారి విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని పాఠశాల సెలవులను పొడిగించాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఆలోచించలేని దుస్థితిలో విద్యాశాఖమంత్రి ఉన్నారని విద్యాశాఖను ఎలా నడపాలో అవగాహన లేని విద్యాశాఖమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఉండడం దురదృష్టకరమని విమర్శించారు. పాఠశాలలలో కరోనా పట్ల ముందస్తు ఏర్పాట్లు లేకుండా యధావిధిగా కొనసాగించడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడడమేనని కరోనా నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రుల ఆందోళనలను దృష్టిలో ఉంచుకొని సెలవులను పొడిగించాలని 15 సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాక్సిన్ అందుబాటులోకి రాకుండా పాఠశాలలను నిర్వహించడం దుస్సాహసమే అవుతుందని ఆయన అన్నారు. కరోనా వైరస్ పై ప్రభుత్వ గణాంకాలు రోజురోజుకీ పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని తగిన ఏర్పాట్లు లేకుండా పాఠశాలలను కొనసాగించడం వలన విద్యార్థులకు, వారినుండి తల్లిదండ్రులకు వైరస్ సోకే ప్రమాదముందని విద్యార్థులలో వైరస్ వ్యాప్తిచెందితే దానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా అని ఆయన ప్రశ్నించారు. ఏ ఒక్క విద్యార్థి కరోనా బారినపడ్డా దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃసమీక్షించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తాడివాడ రమేష్ బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మూస్కుడి రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు, పార్టీ సీనియర్ నాయకులు భూపతి నరేష్, భూపతి మంగయ్యనాయుడు, మల్లాడి మూర్తి, సంకు భాస్కరనాయుడు, హుస్సేన్, సిహెచ్ వాసుబాబు పాల్గొన్నారు.

## ముద్దులొలికే చిన్నారులకు ముచ్చటగా భోగిపళ్ళు



ఇంకొల్లు(ఒంగోలు) : సంక్రాంతి సంబరాలలో భాగంగా, భోగి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని, ఇంకొల్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్.సి.ప్రసాద్ దంపతులు, తమ కొడుకు, కూతురు లకు భోగి పళ్ళు పోసి, ఘనంగా భోగి పండుగ వేడుకలు నిర్వహించారు. ముద్దులొలికే చిన్నారులకు ముచ్చట గా బోగిపళ్ళు పోస్తూ ఉంటే, ఏమీ అర్థం అయిందో తెలియదు కానీ, తన చెల్లికి సైతం, తానే బోగిపళ్ళు పోస్తూ, ఆ చిన్నారి ఆశీర్వదించేందుకు ప్రయత్నం చేసిన తీరు, చూపరులను విశేషంగా ఆకర్షించింది. చిన్నారులకు దిష్టి తీయండమ్మా.. అంటూ చుట్టు పక్కల ముత్తయిదువులు సలహా ఇచ్చి, ఆ చిన్నారులను మురిపెంగా చూస్తూ, మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

## ఉన్నత చదువులు చదివిన వారికి ఘన సన్మానం



చీరాల(ఒంగోలు) : గ్రామంలోని యువతీ యువకులు అందరూ, ఉన్నత చదువులు చదివి, ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఏపీ యుఎఫ్ఐడిసి డైరెక్టర్, మాజీ ఎంపీపీ గవిని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. చీరాల మండలం గవినివారిపాలెం గ్రామంలో ఉన్నత చదువులు చదివిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపి శ్రీనివాస్యాదవ్ మాట్లాడుతూ, వీరిని ఆదర్శంగా తీసుకుని, అందరూ కూడా ఉన్నత చదువు లు చదివి, ఉన్నతస్థాయికి చేరుకుంటారనే సదుద్దేశంతో, యువతను ప్రోత్సహించేందుకు, సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని, మిగతా వారు ఉన్నత చదువులు చదువుకోవాలని ఆశిస్తూ, చేసిన మొదటిప్రయత్నం అని, దీని ముఖ్య ఉద్దేశం అని స్పష్టం చేశారు. గవినివారిపాలెం గ్రామంలో మొట్టమొదటి ఎం.బి.బి.ఎస్. పూర్తిచేసిన బుర్ల తేజ, గోనబోయిన శివకృష్ణ, గోనబోయిన తిరుమలరావు,లండన్లో ఎం.ఎస్.పూర్తి చేసిన దబ్బకూటి వెంకటకృష్ణ,గోనబోయిన అనూష,లను ఘనంగా సన్మానిం చారు.మాజీ ఎం.పి.పి. అండ్ ఏపీ యు.ఎఫ్.ఐ.డి.సి.డైరెక్టర్ గవిని శ్రీనివాస్యాదవ్, గవిని.మణికుమార్, గవిని.సాంబయ్య, గవిని.కోటే శ్వరరావు, గవిని ప్రసాద్, చీదరబోయిన గోపిరాజు, దబ్బకూటి శ్రీనివాసరావు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొని, వీరికి సన్మానం చేశారు.

## పోలీసులే దాడులకు పాల్పడడం దుర్మార్గం - బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి



ఒంగోలు : నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ అరవిందబాబుపై, పోలీసులే దాడిచేయడం దుర్మార్గమని, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు,ఎమ్మెల్యే ఏలూరి.సాంబశివరావు అన్నారు.అధికారఅండతో వైసీపీనేతలు, కార్యకర్తలు,ప్రతిపక్షపార్టీ నేతలు, కార్యకర్తలు లక్ష్యంగా, దాడులకు పాల్పడడం ఏమిటని ప్రశ్నించారు.రాష్ట్రంలో వైసిపిఅరాచకాలు, పోలీసుల దౌర్జన్యాలకు..హద్దు అదుపులేకుండా పోతోందన్నారు. నరసరావుపేట టీడీపీ ఇంచార్జి అరవిందబాబుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే ప్రాణాలు తీసేలా వ్యవహరించడం దుర్మార్గమన్నారు.అల్లర్లకు పాల్పడ్డ వైసీపీకార్యకర్తల్ని వదలి టీడీపీ నేతలు, కార్యకర్తలపై దాడి చేయడం ఏమిటన్నారు.రాష్ట్రంలో వైఎస్.జగన్మోహన్రెడ్డిపాలనలో అభివృద్ధిని గాలికొదిలి ప్రతిపక్షనేతలు, కార్యకర్తల ప్రాణాలు తీస్తున్నారని ఆరోపించారు.అరవిందబాబుకు ఏమైనాజరిగితే ముఖ్యమంత్రి జగన్, డీజీపీదే బాధ్యత వహించాలన్నారు.దాడి చేసిన వారిపై, తక్షణమేచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అరవిందబాబు ఘటనలో ప్రమేయం ఉన్న పోలీసులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు.



## 20న "విజ్ఞాన్ ఆన్‌లైన్" లాంచింగ్

### ఏపీ విద్యాశాఖ ఆదిమూలపు సురేష్ చేతుల మీద ప్రారంభం

పొన్నూరు జనవరి17 (ప్రజా పాలన ప్రతినిధి) : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఈ నెల 20న "విజ్ఞాన్ ఆన్‌లైన్" లాంచింగ్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నట్లు వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20న జరిగే విజ్ఞాన్ ఆన్‌లైన్ లాంచింగ్ ప్రోగ్రామ్‌కు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ, హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, గుంటూరు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్, ప్రొఫెసర్ కే.హేమచంద్రారెడ్డి, విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ విద్యా సంస్థల వైస్ చైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు పాల్గొంటారని తెలియజేసారు. ఈ లాంచింగ్ ప్రోగ్రామ్ వలన ఆన్‌లైన్ లెర్నింగ్ విభాగంలో బీబీఏ(జనరల్), ఎంబీఏ (హెచ్ఆర్), ఎంబీఏ (ఫైనాన్స్), ఎంబీఏ(జనరల్) కోర్సులతో పాటు ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ విభాగంలో 4 కోర్సులైన బీబీఏ (జనరల్), ఎంబీఏ (ఫైనాన్స్), ఎంబీఏ (జనరల్), ఎంబీఏ (హెచ్ఆర్) కోర్సులకు సంబంధించిన క్లాసులు విద్యార్థులకు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు.

## పోలవరం కాలువలో దూకి యువకుడు మృతి



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి జనవరి17: గన్నవరం మండలం గొల్లనపల్లి పోలవరం కాలువలో సెల్ఫీ వీడియో తీసి పోలవరంలో కాలువలో దూకిన యువకుడు సెల్ఫీ వీడియోలో అన్నయ్య ఎవరిని నమ్మకు అని పలికిన గణేష్ గొల్లనపల్లి గ్రామానికి చెందిన పోతురాజు గణేష్(18) గా గుర్తించిన గన్నవరం పోలీసులు పోలవరం కాలువ నుంచి గణేష్ మృతదేహాన్ని బయటకు తీసిన ఎన్డిఆర్ఎఫ్ బృందం పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రికి గణేష్ మృతదేహాన్ని తరలించి పోస్టుమార్టం అనంతరం పోలీసులు గణేష్ మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.


## వైద్యసేవలకు కోవిడ్ కేర్ సెంటర్లను సిద్ధంగా ఉంచండి



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి జనవరి: కోవిడ్ కేర్ సెంటర్లను పూర్తి స్థాయి వైద్య సేవలతో సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు.గూడవల్లి కోవిడ్ కేర్ సెంటర్లలో కల్పిస్తున్న సదుపాయాలు, మౌలిక వసతులను సోమవారం జిల్లా కలెక్టర్ జె. నివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు వేగంగా విస్తరిస్తున్న కరోనా వైరస్ వ్యాప్తిని దృష్టిలో ఉంచుకొని అవసరమైన బాధితులకు వైద్య సేవలు అందించేందుకు వీలుగా కోవిడ్ కేర్ సెంటర్లను అన్ని సదుపాయాలతో సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతీ నియోజకవర్గంలోనూ తక్షణమే100 బెడ్స్ తో కోవిడ్ కేర్ సెంటర్ల ఏర్పాటు పూర్తిచేసి అందుబాటులో ఉంచాలని . అత్యవసరమైతే 200 బెడ్స్ ను కూడా సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.ఇందుకు అవసరమైన బెడ్స్, వాటిపై కొత్త బెడ్ షీట్స్ ఉంచాలని,వెల్కమ్ కిట్, మెడికల్ కిట్ వైద్య సేవలు తీసుకునే బాధితులకు అందించేందుకు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. కోవిడ్ కేర్ సెంటర్లలో వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్య, శానిటేషన్ సిబ్బంది మూడు షిఫ్టుల్లో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కోవిడ్ కేర్ సెంటర్లలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని అన్నారు. రోగులకు అందించే అల్పాహారం, భోజనం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. రోగుల సంఖ్య పెరిగినట్లయితే తగిన విధంగా కోవిడ్ కేర్ సెంటర్ల లలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో కోవిడ్ కేర్ సెంటర్లలో వైద్య సేవలు అందించడం ద్వారా ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు.


# రిస్క్ తీసుకోలేమంటున్న టాలీవుడ్ స్టార్స్..!

కోవిడ్ ఫస్ట్ వేవ్ మరియు సెకండ్ వేవ్ తర్వాత టాలీవుడ్ లో స్టార్స్ అందరూ జాగ్రత్తలు తీసుకుంటూ షూటింగ్ లలో పాల్గొన్నారు. అయితే ఇప్పుడు దేశవ్యాప్తంగా కరోనా మరియు కొత్త వేరియంట్ ఓమిక్రాన్ కేసులు పెరుగుతుండటంతో స్టార్స్ ఎవరూ రిస్క్ తీసుకోవడం లేదని తెలుస్తోంది. ఇటీవల కాలంలో పలువురు నటీనటులు – సిబ్బంది వైరస్ బారిన పడటంతో అనేక చిత్రాల షూటింగ్ లు నిలిపివేయబడ్డాయి. ఇప్పుడు చిరంజీవి – బాలకృష్ణ – వెంకటేష్ – పవన్ కళ్యాణ్ – రామ్ చరణ్ – అల్లు అర్జున్ వంటి అగ్ర నటులందరూ తమ రాబోయే చిత్రాలను సెట్స్ పైకి తీసుకురావడానికి సిద్ధంగా లేరని తెలుస్తోంది. ప్రస్తుతం నాలుగు సినిమాలను లైన్ లో పెట్టిన మెగాస్టార్ చిరంజీవి.. కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో




కొన్ని వారాల పాటు ఇంటికే పరిమితం కావాలని నిర్ణయించుకున్నాడట. అలానే నందమూరి బాలకృష్ణ – గోపీచంద్ మలినేని చిత్రాన్ని ఈ జనవరిలోనే సెట్స్ మీదకు తీసుకెళ్లాలని ప్లాన్ చేయగా.. ఇప్పుడు మరికొన్ని రోజులు ప్రీ ప్రొడక్షన్ మీదనే దృష్టి పెట్టాలని భావిస్తున్నారట. కోవిడ్ నుంచి కోలుకున్న మహేష్ బాబు ప్రస్తుతం హెూమ్ ఐసోలేషన్ లోనే ఉన్నారు. షూటింగ్ లో పాల్గొనడానికి ఇంకాస్త సమయం తీసుకోనున్నారు. ఇక ఇటీవలే రష్యా నుంచి తిరిగి వచ్చిన పవన్ కళ్యాణ్.. 'హరి హర వీరమల్లు' షూటింగ్ పునః ప్రారంభించాలని అనుకున్నారు. కానీ కరోనా నేపథ్యంలో ఇంకా సెట్స్ లో అడుగుపెట్టలేదు. అల్లు అర్జున్ 'పుష్ప: ది రూల్' చిత్రాన్ని ఫిబ్రవరిలోనే స్టార్ట్ చేయాలని భావించారు. కానీ ఇప్పుడు పరిస్థితులు అనుకూలిస్తే మార్చిలో సెట్స్ మీదకు వెళ్లాలని అనుకుంటున్నారట. అలానే ట్రిపుల్ హీరోలు ఎన్టీఆర్ – రామ్ చరణ్ కూడా షూటింగ్ కు కాస్త బ్రేక్ తీసుకొని ఫ్యామిలీతో గడుపుతున్నారు. స్టార్ హీరోయిన్ అనుష్క కరోనా భయంతో నవీన్ పొలిశెట్టి సినిమాకు డేట్స్ ఇవ్వడం లేదని ప్రచారం జరుగుతోంది. ఇలా టాలీవుడ్ స్టార్స్ అందరూ జనవరి – ఫిబ్రవరిలో చిత్రీకరణలో పాల్గొనడానికి మానసికంగా సిద్ధంగా లేరని తెలుస్తోంది. రోజురోజుకూ కోవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య పెరగడంతో.. తమ సినిమాల షూటింగ్ లను ప్రస్తుతానికి హెూల్డ్ లో పెడుతున్నారు. కేసులు తగ్గి పరిస్థితులు సానుకూలంగా మారితే తిరిగి సెట్స్ లో అడుగుపెట్టే అవకాశం ఉంది.

# పుష్పరాజ్ క్రేజ్ కి అమూల్ టీమ్ ఫిదా




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన తాజా పాన్ ఇండియా మూవీ పుష్ప ది రైజ్. సుకుమార్ డైరెక్ట్ చేసిన ఈ మూవీని ముత్యం శెట్టి మీడియాతో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మించింది. రష్మిక మందన్న హీరోయిన్ గా నటించిన ఈ మూవీ గత ఏడాది డిసెంబర్ 17న ప్రపంచ వ్యాప్తంగా ఐదు భాషల్లో విడుదలై సంచలన విజయాం సాధించింది. బాక్సాఫీస్ వద్ద వసూళ్ల పరంగా దూసుకుపోతోంది. ఈ మూవీ విడుదలై నెలరోజులు కావస్తున్న బాక్సాఫీస్ వద్ద ఏమాత్రం జోరు తగ్గడం లేదు. అంతే కాకుండా ఓటీటీలో విడుదలైనాక జోరు తగ్గుతుందని అంతా భావించారు కానీ ఓటీటీ రిలీజ్ తరువాత ఈ మూవీపై క్రేజ్ మరింతగా పెరిగింది. వసూళ్ల పరంగానూ రికార్డులు సృష్టిస్తోంది. ఇంత కాలం స్టైలిష్ స్టార్ గా పేరు తెచ్చుకోవడమే కాకుండా స్క్రీన్ పై స్టైలిష్ గా కనిపించే బన్నీ తొలి సారి ఊర మాస్ పాత్రలో కనిపించిన తీరు ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంటోంది. అంతే కాకుండా అతని మేనరిజమ్స్ డైలాగ్స్ సినిమాకు హ్యూజ్ క్రేజ్ని తెచ్చిపెట్టింది. పుష్పరాజ్ పాత్రలో బన్నీ కనిపించిన తీరు అభిమానులతో సినీ ప్రియుల్ని కూడా ఫిదా చేసింది. దక్షిణాదితో పాటు ఉత్తరాదిలోనూ రికార్డ్స్ క్రియేట్ చేస్తూ సంచలనం సృష్టిస్తున్న ఈ మూవీకి అమూల్ ట్రీమ్ క్రేజీగా ట్రీట్ ఇచ్చారు. ఇప్పటికే ఈ మూవీలో బన్నీ చెప్పిన డైలాగ్ దేశ వ్యాప్తంగా ట్రెండింగ్ అవుతున్న విషయం తెలిసిందే. అంతే కాకుండా ఈ మూవీలోని పాటలకు ప్రముఖ స్టార్స్ సెలబ్రిటీలు స్టెప్స్ వేస్తూ వేరల్ చేస్తున్నారు. ఇదిలా వుంటే ఈ మూవీ క్రేజ్ కి తాజాగా ప్రముఖ డైరీ బ్రాండ్ అమూల్ ఫిదా అయింది. పుష్పక్ ద స్లైస్ పేరుతో ఓ పోస్టర్ ని రిలీజ్ చేసి పుష్ప టీమ్ ని అభినందించింది. అంతే కాకుండా బన్నీ రష్మిక పాత్రలని పోలివుండేలా కార్టూన్స్ ని క్రియేట్ చేసి సర్ ప్రైజ్ ఇచ్చింది. అమూల్ టాపికల్ సరికొత్త యాక్షన్ డ్రామా మూవీ భారీ హిట్ అంటూ షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. అంతే కాకుండా ఈ పోస్ట్ కు అముల్లు.. అర్జున్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ఈ పోస్ట్ కి బన్నీ రిప్లై ఇచ్చాడు. అల్లు టు మల్లు టు అములు అర్జున్ అంటూ లవ్ ఎమోజీని షేర్ చేశారు బన్నీ.

# మహేష్ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ ?



సూపర్ స్టార్ మహేష్ బాబు త్రివిక్రమ్ కలయికలో రాబోతున్న క్రేజీ సినిమాలో మరో కీలక పాత్రలో బాలీవుడ్ మాజీ హీరో సునీల్ శెట్టి కనిపించబోతున్నాడు. నిజానికి ఈ పాత్రలో కన్నడ సీనియర్ హీరో వి. రవిచంద్రన్ నటించబోతున్నాడని ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే, ఇప్పుడు సునీల్ శెట్టి పేరు వినిపిస్తోంది. ఇక ఈ సినిమాలో హీరోయిన్ గా క్రేజీ హీరోయిన్ పూజా హెగ్డే నటిస్తోంది. ఫిబ్రవరి నుంచి షూట్ స్టార్ట్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ముందుగా మహేష్ పై సోలో సాంగ్ ను అలాగే ఒక ఫైట్ ను తీస్తారట. ఆ తర్వాత లాంగ్ షెడ్యూల్ ను ప్లాన్ చేస్తారట. ఇక పదకొండు సంవత్సరాల తరువాత మహేష్ త్రివిక్రమ్ కలయికలో సినిమా వస్తుండే సరికి ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా ఎన్టీఆర్ తో 'అరవింద సమేత, అల్లు అర్జున్ తో 'అల వైకుంఠపురములో' వంటి వరుస హిట్ చిత్రాల తర్వాత త్రివిక్రమ్ ఈ సినిమా చేస్తున్నాడు. అందుకే ఈ సినిమా పై రెట్టింపు అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రాన్ని హారిక హాసిని క్రియేషన్స్ నిర్మించబోతుంది.

# క్రేజీ ప్రొడక్షన్ కంపనీతో సామ్ బిగ్ డీల్

సమంత ని వ్యక్తిగత సమస్యలు చుట్టుముట్టి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా ఆమె కెరీర్ మాత్రం రాకెట్ స్పీడుతో దూసుకుపోతూ ఆశ్చర్యపరుస్తోంది. బాలీవుడ్ సిరీస్ ఫ్యామిలీ మెన్ – 2 సిరీస్ తో దేశ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్న సమంత ఆ తరువాత హీరో నాగచైతన్యతో విడాకులు తీసుకుంటున్నానని ప్రకటించి షాకిచ్చింది. అప్పటి నుంచి మానసికంగా ఎమోషనల్ అయిన సామ్ తన స్నేహితులతో కలిసి తీర్థయాత్రలు చుట్టొచ్చేసింది. ఆ తరువాత మళ్లీ సినిమాల్లో నటించడం మొదలుపెట్టింది. పుష్పలో స్పెషల్ సాంగ్ చేసి మరింత పాపులారిటీని సొంతం చేసుకున్న సామ్ ప్రస్తుతం బాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. అంతే కాకుండా భారీ క్రేజ్ ని సొంతం చేసుకుంది. ఫ్యామిలీ మెన్ 2 సిరీస్ తో సౌత్ లోనూ తన సత్తా చాటుకున్న సామ్ ఇప్పుడు అక్కడి మేకర్స్ కి హాట్ ఫేవరేట్ గా మారింది. గుణశేఖర్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న శాకుంతలం మూవీని పూర్తి చేసిన తాజాగా యశోదలో నటిస్తోంది. సూపర్ నేచురల్ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఈ మూవీ షూటింగ్ లో పాల్గొంటున్న సామ్ తాజాగా మరో సారి ఫ్యామిలీ మెన్ డైరెక్టర్స్ తో కలిసి పనిచేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఈ వెబ్ సిరీస్ త్వరలోనే ప్రారంభం కానుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా వుంటే బాలీవుడ్ కు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ సమంతకు ఓ క్రేజీ ఆఫర్ ఇవ్వడమే కాకుండా ఆమెతో బిగ్ డీల్ ని కుదుర్చుకున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. యష్ రాజ్ ఫిల్మ్స్ సంస్థ సమంతతో మూడు చిత్రాలకు సంబంధించిన ఒప్పందం కుదుర్చుకుందట. బాలీవుడ్ లో యష్ రాజ్ ఫిల్మ్స్ కున్న క్రేజ్ అందరికి



తెలిసిందే. దాంతో సమంత ఈ ఆఫర్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని చెబుతున్నారు. యశోద తమిళంలో చేస్తున్న కాతువాకుల రెండు కాదల్ రాజ్ ఎన్ డీకెల వెబ్ సిరీస్ తరువాత యష్ రాజ్ ఫిల్మ్స్ చిత్రాల్లో సమంత నటించనుందని తెలిసింది. దీనికి సంబంధించిన అఫీషియల్ న్యూస్ త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం వుందని చెబుతున్నారు. అంతే కాకుండా యష్ రాజ్ ఫిల్మ్స్ లో చేయనున్న మూడు చిత్రాలకు గానూ సమంత భారీ పారితోషికం డిమాండ్ చేసిందని అందుకు వారు కూడా సాను కూలంగానే స్పందించారట. ఇదే నిజమైతే సామ్ కెరీర్ మరో దశ తిరిగినట్టే అంటున్నాయి టాలీవుడ్ ఇండస్ట్రీ వర్గాలు.


# సూపర్ హిట్ సీక్వెల్ డైరెక్టర్ కన్ఫ్యూజన్




బాహుబలి రచయిత విజయేంద్ర ప్రసాద్ పాన్ ఇండియా స్టార్ రైటర్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయన రచన సారథ్యంలో పలు బాలీవుడ్ చిత్రాలు విడుదల అయ్యి ఘన విజయం ను దక్కించుకున్నాయి. బజరంగీ భాయిజాన్ సినిమా తో బాలీవుడ్ లో టాప్ స్టోరీ టెల్లర్ గా నిలిచిన విజయేంద్ర ప్రసాద్ ఇప్పుడు పలు సినిమాలకు కథలు అందిస్తున్నాడు. బాలీవుడ్ లో సినిమాల కథల విషయంలో విజయేంద్ర ప్రసాద్ తో చర్చలు జరిపేందుకు ఎంతో మంది స్టార్ ఫిల్మ్ మేకర్స్ ముందుకు వస్తున్నారు. ఇప్పుడు విజయేంద్ర ప్రసాద్ దృష్టి బాలీవుడ్ లో సూపర్ హిట్ అయిన బజరంగీ భాయిజాన్ సినిమాకు సంబంధించిన సీక్వెల్ పై ఉందని తెలుస్తోంది. తాజాగా ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కథను సిద్దం చేసినట్లుగా కూడా చెప్పుకొచ్చాడు. ఆర్ ఆర్ ఆర్ సినిమా ముంబయి ప్రీ రిలీజ్ ఈవెంట్ లో సల్మాన్ ఖాన్ పాల్గొన్న విషయం తెల్సిందే. ఆ సమయంలో విజయేంద్ర ప్రసాద్ కథ సిద్దం చేస్తే బజరంగీ భాయిజాన్ సీక్వెల్ ను చేసేందుకు సిద్దం అన్నట్లుగా ప్రకటించాడు. అతి త్వరలోనే ఆ సినిమా మొదలు అవ్వడం ఖాయం అంటూ అంతా అనుకుంటూ ఉన్న సమయంలో అనూహ్యంగా రచయిత విజయేంద్ర ప్రసాద్ దర్శకుడి విషయంలో ట్విస్ట్ పెట్టాడు. బజరంగీ భాయిజాన్ సినిమా కు కబీర్ ఖాన్ దర్శకత్వం వహించిన విషయం తెల్సిందే. ఇప్పుడు ఆయనే సీక్వెల్ కు డైరెక్షన్ చేస్తాడని చెప్పలేం అన్నట్లుగా విజయేంద్ర ప్రసాద్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఈ సీక్వెల్ ను ఎవరి దర్శకత్వంలో చేయాలి అనేది సల్మాన్ ఖాన్ ఇష్టం. ఆయన నిర్ణయం అనుసారంగానే సీక్వెల్ మొదలు అవుతుంది అన్నట్లుగా అభిప్రాయం వ్యక్తం చేశాడు. కబీర్ ఖాన్ ప్రస్తుతం పలు ప్రాజెక్ట్ లను చేపట్టాడు. ఇప్పటికే షూటింగ్ దశలో కూడా ఆయన ప్రాజెక్ట్ ఉంది. కనుక ఆ సినిమాలను పూర్తి చేసేందుకు కాస్త సమయం పట్టే అవకాశం ఉంది. కనుక ముందే ఈ సినిమాను పట్టాలెక్కించాలంటే మరో దర్శకుడితో వెళ్లాల్సి ఉంది. మరి ఆ వేరే దర్శకుడు విజయేంద్ర ప్రసాద్ అవ్వకూడదా అనే చర్చ కూడా జరుగుతోందట. సల్మాన్ ఖాన్ మరియు విజయేంద్ర ప్రసాద్ లు తమ అనుభవంతో ఈ సీక్వెల్ ను ముందుకు తీసుకు వెళ్తే ఖచ్చితంగా మంచి ఫలితం దక్కుతుంది అనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. కాని విజయేంద్ర ప్రసాద్ తెరకెక్కించిన ఏ ఒక్క సినిమా సక్సెస్ కాలేదు. కనుక ఆయన సినిమాలకు దర్శకత్వం వహించాలనే ఆలోచనను వదిలేశాడు. కనుక సీక్వెల్ కు మరెవ్వరైనా కొత్త దర్శకుడు వర్క్ చేస్తాడా అనేది చూడాలి.

# ప్రభాస్ సలార్ లో హైలైట్ సీక్వెన్స్ అదే !

నేషనల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న భారీ క్రేజ్ ప్రాజెక్ట్స్ లో 'సలార్' ఒకటి. పైగా పవర్ ఫుల్ యాక్షన్ చిత్రం ఇది. అందుకే, 'సలార్' సినిమా పై నేషనల్ రేంజ్ లో భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా సలార్ పై బాలీవుడ్ ప్రేక్షకులు బాగా ఆసక్తి చూపిస్తున్నారు. పైగా కేజీఎఫ్ లాంటి హై వోల్టేజ్ మూవీ తీసిన 'ప్రశాంత్ నీల్' దర్శకత్వంలో రాబోతున్న సినిమా ఇది. అందుకే అంచనాలు రోజురోజుకు రెట్టింపు అవుతున్నాయి. అయితే ఆ అంచనాలను అందుకోవడానికి మేకర్స్ కూడా భారీగా కసరత్తులు చేస్తున్నారు. ఈ సినిమా ప్రీ క్లైమాక్స్ లో ఓ యాక్షన్ సీక్వెన్స్ ఏకంగా 20 కోట్లు ఖర్చు పెట్టారట. హాలీవుడ్ స్థాయిలో ఈ యాక్షన్ సీక్వెన్స్ ఉండబోతుందని తెలుస్తోంది. .ఇక ఈ సినిమాలో హీరోయిన్ గా శృతి హాసన్ నటిస్తోంది. ఆమెది ట్రాజెడీ క్యారెక్టర్ అని.. ప్రభాస్ శృతి హాసన్ మధ్య ట్రాక్ కూడా వెరీ ఎమోషనల్ గా ఉంటుందని తెలుస్తోంది. ఇక ఈ సినిమాలో ఒక స్పెషల్ సాంగ్ ఉందని.. కాగా ఆ సాంగ్ కోసం బాలీవుడ్




స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ కనిపించబోతుందని తెలుస్తోంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com